సాక్షి
పశ్చిమగోదావరి

మంగళవారం । 7 । నవంబర్ । 2023



'నారాయణ' నిర్లక్ష్యం

నారాయణ విద్యాసంస్థల కళాశాల బస్సు రోడ్డు ప్రమాదానికి గురికాగా 17 మంది విద్యార్థులకు తీవ్ర గాయాలయ్యాయి.

IIలో ▸



భార్యపై కత్తితో దాడి

ఇంటికి వచ్చిన భార్యపై భర్త కత్తితో దాడి చేసిన సంఘటన తాడేపల్లిగూడెం మండలం మాధవరంలో చోటుచేసుకుంది.

IIలో ▸



నిషేధిత సిగరెట్ల స్వాధీనం

పెదపాడు మండలం కలపర్రు టోల్‌గేట్ వద్ద రూ.75 లక్షల విలువైన నిషేధిత సిగరెట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

IIలో ▸

రైతులకు నిండైన భరోసా

వైఎస్సార్ రైతు భరోసా

- నేడు రెండో విడత సాయం అందజేత
- ఉమ్మడి జిల్లాలో 3,31,287 మంది అర్హులు
- రూ.135.36 కోట్ల మేర లబ్ధి

ఏలూరు జిల్లాలో రెండో విడత లబ్ధిదారులు

నియోజకవర్గం	రైతుల సంఖ్య	సాయం (రూ.కోట్లలో)
చింతలపూడి	45,141	18.79
దెందులూరు	26,304	10.87
కైకలూరు	11,577	4.76
నూజివీడు	40,455	16.73
పోలవరం	42,467	17.58
ఉంగుటూరు	24,141	9.99
ఏలూరు	2,814	1.19
ద్వారకాతిరుమల మండలం	11,428	4.67



పశ్చిమగోదావరి జిల్లాలో రెండో విడత లబ్ధిదారులు

నియోజకవర్గం	రైతుల సంఖ్య	సాయం (రూ.కోట్లలో)
భీమవరం	10,807	4.32
ఆచంట	27,263	10.91
నరసాపురం	13,319	5.33
పాలకొల్లు	12,757	5.10
తాడేపల్లిగూడెం	21,812	8.72
తణుకు	20,215	8.09
ఉండి	14,339	5.74
గణపవరం మండలం	6,448	2.58

సాక్షి, భీమవరం/ఏలూరు (మెట్రో): వ్యవసాయాన్ని పండుగ చేయాలన్న సంకల్పంతో.. అన్నదాతల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి విత్తు నుంచి పంట విక్రయాల వరకు అన్నింటా అండగా ఉంటున్నారు. ప్రతి దశలోనూ రైతులకు పథకాలు అమలుచేస్తూ వ్యవసాయానికి తోడ్పాటు అందిస్తున్నారు. దీనిలో భాగంగా ఏటా వైఎస్సార్ రైతు భరోసా కింద పెట్టుబడి సాయం అందిస్తున్నారు. ఈ ఏడాది రైతు భరోసా రెండో విడత సాయాన్ని మంగళవారం రైతుల ఖాతాల్లో జమచేయనున్నారు. పశ్చిమగోదావరి జిల్లాలో 1,26,960 మందికి రూ.50.78 కోట్లు, 2,04,327 మందికి రూ.84.58 కోట్లు మొత్తంగా 3,31,287 మందికి రూ.135.36 కోట్లు అందించనున్నారు. ఇప్పటికే రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటుచేసి విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు తక్కువ ధరలకే అందిస్తోంది. సబ్సిడీపై వరినాట్లు, వరికోత యంత్రాలు, ట్రాక్టర్లు, స్ప్రేయర్లు, వ్యవసాయ పరికరాల వంటివి పంపిణీ చేస్తోంది.

పెట్టుబడి కష్టాలు తీర్చేలా..

జిల్లాలో రైతులు వరి సాగుకు పెట్టుబడి కోసం వడ్డీ వ్యాపారులు, ధాన్యం కమీషన్ ఏజెంట్లు, రైస్ మిల్లర్లను ఆశ్రయించేవారు. ఎరువులు, పురుగు మందులకు అధిక ధరలతోపాటు వడ్డీ కూడా వసూలు చేయడంతో రైతులు తీవ్రంగా నష్టపోయేవారు. అయితే వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం జగన్ ఏటా సాగు సమయాల్లో పెట్టుబడి సాయంగా రైతుల బ్యాంకు ఖాతాల్లో సొమ్ములు జమ చేయడంతో రైతుల కష్టాలు తీరాయి. ఏడాదికి మూడు విడతల్లో కేంద్ర ప్రభుత్వ (పీఎం కిసాన్) సాయంతో కలిపి రూ.13,500 చొప్పున అందిస్తున్నారు. దీనిలో భాగంగా ఈ ఏడాది రెండో విడత సాయానికి ఏర్పాట్లు చేశారు. పశ్చిమగోదావరి జిల్లాలో 1,26,960 మంది రైతులు ఉండగా వీరిలో సొంత భూమి గల వారు 1,20,901, కౌలు రైతులు 6,582, దేవదాయ భూములు సాగుచేసే వారు 287 మంది ఉన్నారు. వీరందికీ మొదటి విడతగా ఇప్పటికే రూ.7,500 చొప్పున జమచేయగా రెండో విడతగా రూ.4 వేల చొప్పున జమచేయనున్నారు. వచ్చే జనవరిలో మరో రూ.2 వేలు చొప్పున అందిస్తారు.



ఎంతో మేలు

నేను 2.73 ఎకరాల్లో వరిసాగు చేస్తున్నాను. నాట్లు వేయడానికి ముందుగానే ప్రభుత్వం పెట్టుబడి సాయం అందించడంతో సొమ్ముల కోసం వెతుకులాట తప్పింది. రైతు భరోసా సొమ్ములు రైతులకు అండగా నిలుస్తున్నాయి.

– కఠారి సూర్యనారాయణరాజు, వేండ్ర, పాలకోడేరు మండలం



ఏర్పాట్లు పూర్తి

పశ్చిమగోదావరి జిల్లాలోని 20 మండలాల్లో 1,26,960 మంది రైతులు లబ్ధి పొందనున్నారు. సుమారు రూ.50.78 కోట్లను రైతుల బ్యాంకు ఖాతాల్లో ప్రభుత్వం జమచేయనుంది. ఈ మేరకు ఏర్పాట్లు పూర్తయ్యాయి.

– జెడ్.వెంకటేశ్వరరావు, జిల్లా వ్యవసాయశాఖాధికారి, భీమవరం



ఎన్నడూ లేనివిధంగా..

రైతులకు పెట్టుబడి సాయం గతంలో ఏ ప్రభుత్వం అందించిన దాఖలాలు లేవు. సీఎం జగన్‌కు రైతుల కష్టం తెలియడంతో సంక్షేమ పథకాలతో అండగా నిలుస్తున్నారు. రానున్న రోజుల్లో మరింత భరోసాగా ఉంటారనే నమ్మకం రైతులకు ఉంది.

– గాదిరాజు రామకృష్ణంరాజు, పాలకోడేరు

1,670 మందికి నేత్ర శస్త్రచికిత్సలు

కలెక్టర్ ప్రశాంతి



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్

భీమవరం (ప్రకాశంచౌక్): జిల్లాలో గుర్తించిన 1,670 మందికి కంటి శుక్లాల శస్త్రచికిత్సలను సకాలంలో నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశించారు. తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి సోమవారం సీఎం జగన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జగనన్న ఆరోగ్య సురక్ష, తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లతో సమీక్షించారు. భీమవరం కలెక్టరేట్ నుంచి కలెక్టర్ ప్రశాంతి, డీఎంహెచ్‌ఓ డాక్టర్ డి.మహేశ్వరరావు, ఆరోగ్యశ్రీ జిల్లా కో–ఆర్డినేటర్, డీఎల్‌డీఓ కేసీహెచ్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ ప్రశాంతి సంబంధిత అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో గుర్తించిన 1,670 మందిలో ఎంత మందికి కంటి వైద్య సహాయం అందించాలి, ఎంత మందికి శుక్లాల ఆపరేషన్ చేయాల్సి ఉంటుందనే విషయాన్ని ముందుగా గుర్తించాలన్నారు. శుక్లాల ఆపరేషన్లను నెట్‌వర్క్ ఆస్పత్రుల సహాయంతో డిసెంబర్ నెలాఖరులోపు పూర్తి చేసేందుకు పటిష్ట షెడ్యూల్‌ను రూపొందించాలన్నారు. తణుకు, తాడేపల్లిగూడెం ఏరియా ఆస్పత్రుల్లో ప్రస్తుతం కంటి శుక్లాల ఆపరేషన్లను నిర్వహించడం వలన సాధారణ ఆపరేషన్లకు ఆటంకంగా ఉందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని సకాలంలో ఆపరేషన్లు పూర్తి చేయడానికి నెట్‌వర్క్ ఆస్పత్రుల సహాయం కోరుతూ రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించామని తెలిపారు.

న్యూస్‌రీల్

వైఎస్సార్ బీమాతో అండ



బాధితురాలికి రూ.5 లక్షల చెక్కు అందిస్తున్న డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ

పెంటపాడు: అనుకోని ప్రమాదాలు, ఆపద సమయాల్లో వైఎస్సార్ బీమా ఆ కుటుంబానికి కొండంత అండగా నిలుస్తుందని ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. మండలంలోని జట్లపాలెంలో ఎస్సీ పేటకు చెందిన దాసి శామ్యూల్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. వైఎస్సార్ బీమాలో భాగంగా సంబంధిత పత్రాలు సచివాలయానికి అందించిన వారంలోనే రూ.5 లక్షలను ప్రభుత్వం మంజూరు చేసింది. నామినీ దాసి పుష్పలతకు సోమవారం ఉప ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో ఈ మేరకు చెక్కు అందించారు. శామ్యూల్ కుటుంబసభ్యులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు కట్టుబోయిన కృష్ణప్రసాద్, సర్పంచ్ ఖండవల్లి మణిరాజు, ఎంపీపీ దాసరి హైమావతి, పార్టీ అధ్యక్షుడు కైగాల శ్రీనివాస్ పాల్గొన్నారు. అలాగే మట్టి ఖర్చుల కింద రూ.10 వేలను ఇప్పటికే గ్రామ నాయకులు అందించారు.

స్పందన అర్జీలకు కచ్చిత పరిష్కారం



అర్జీలు స్వీకరిస్తున్న డీఆర్వో కృష్ణవేణి

భీమవరం (ప్రకాశంచౌక్): స్పందన అర్జీలకు కచ్చితమైన పరిష్కారం చూపాలని జిల్లా రెవెన్యూ అధికారి కె.కృష్ణవేణి అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో స్పందన కార్యక్రమంలో భాగంగా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బీఎస్ నారాయణరెడ్డి, పీడీ హౌసింగ్ ఆర్‌సీ ఆనంద్‌కుమార్, డీఆర్‌డీఏ పీడీ ఏఎంఎస్‌ఎస్ వేణుగోపాల్, సీఐ జీవీఎస్ పైడేశ్వరరావు కలిసి ఆమె అర్జీలు స్వీకరించారు. దరఖాస్తులు రీ ఓపెన్ కాకుండా చూడాలని, త్వరితగతిన చక్కటి పరిష్కారం చూపాలన్నారు. స్పందనలో 224 అర్జీలు స్వీకరించామన్నారు. వివిధ శాఖల జిల్లా అధికారులు, వయోవృద్ధుల ట్రిబ్యునల్ సభ్యుడు మేళం దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

32 రోజులు.. రూ.2.99 కోట్లు

చిన వెంకన్న హుండీ ఆదాయం లెక్కింపు



హుండీల ఆదాయాన్ని లెక్కిస్తున్న దృశ్యం

ద్వారకాతిరుమల: ద్వారకాతిరుమల చిన వెంకన్న హుండీల ఆదాయాన్ని సోమవారం లెక్కించారు. 32 రోజులకు నగదు రూపేణా రూ.2,99,75,448, కానుకల రూపంలో 388 గ్రాముల బంగారం, 10.056 కిలోల వెండితో పాటు అధికంగా విదేశీ కరెన్సీ లభించినట్టు ఈఓ వేండ్ర త్రినాథరావు తెలిపారు. అలాగే లెక్కింపులోకి రాని రద్దయిన పాత రూ.2,000, రూ.1,000, రూ.500 నోట్ల ద్వారా రూ.69 వేలు లభించాయన్నారు. ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సహకార సంస్థల బలోపేతానికి సదస్సులు

ఏలూరు(మెట్రో): కేంద్ర సహకార శాఖ ఆదేశాలకు అనుగుణంగా సహకార సంస్థల ఆర్థిక బలోపేతానికి సభ్యులు భాగస్వామ్యాన్ని పెంచడానికి రాష్ట్ర, జిల్లాస్థాయిలో అవగాహన సదస్సుల ఏర్పాటులో భాగంగా స్టేట్ కో–ఆర్డినేటర్ ఎస్‌ఎల్‌ఎన్‌టీ శ్రీనివాస్ సోమవారం కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్‌ను కలిశారు. జిల్లాలో నిర్వహించే అవగాహన సదస్సులు గురించి వివరించారు. వీటిని విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులకు ఆదేశాలివ్వాలని కోరారు. సదస్సులకు పూర్తి సహకారమిస్తామని కలెక్టర్ అన్నారు. ఈ మేరకు జిల్లా సహకార అధికారికి ఆదేశాలు ఇచ్చారు.

పోస్టుల భర్తీ

ఏలూరు (టూటౌన్): మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ విభాగంలో ఏడాదిపాటు కాంట్రాక్టు పద్ధతిపై పనిచేసేందుకు వివిధ పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు జిల్లా స్త్రీ,శిశు సంక్షేమ సాధికారత శాఖాధికారి కేఏవీఎల్ పద్మావతి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఏలూరు జిల్లా కార్యాలయంలో జిల్లా–కోఆర్డినేటర్, కుక్కు నూరు, కైకలూరు సీడీపీఓ ప్రాజెక్టులో బ్లాక్ కో–ఆర్డినేటర్ పోస్టులకు దరఖాస్తులు కోరుతున్నట్లు పేర్కొన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి భారీగా చేరికలు



మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు సమక్షంలో పార్టీలో చేరిన నక్కావారిపాలెం కాపు సంఘ నాయకులు

పెనుగొండ: సిద్ధాంతంలోని నక్కావారిపాలెంలో కాపు సంఘానికి చెందిన పలువురు మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు సమక్షంలో పార్టీలో చేరారు. సోమవారం తూర్పుపాలెంలో జరిగిన కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు పార్టీ కండువా కప్పి వారిని సాదరంగా ఆహ్వానించారు. పంచాయతీ సభ్యుడు ఆకుల బొర్రయ్య ఆధ్వర్యంలో ఆకుల మనోహర్, ఉంగరాల వెర్రిబాబు, నక్కా రామారావు, చిక్కాల చిన్న, నక్కా మసేను, నక్కా రాజేస్, నక్కా సందీప్, చిక్కాల నరింహమూర్తి, పాలనాటి గోవిందు, నక్కా రాంబాబు, నక్కా చిన్ని, నక్కా కల్కి, ఉంగరాల సాయిబాబు, నక్కా శ్రీను, నక్కా సోమరాజు, నక్కా నాగరాజు, పెద కాపు, సంగీతం సత్యనారాయణ, ముదుకొండ శ్రీను, నక్కా కాశి, బి.ప్రసాద్, నక్కా సత్యనారాయణ, దిరిశాల సత్తియ్య, ముదగండి సూరి, నక్కా నాని, బందారు నాని, ముదిగొండ ముని, ఆకుల ఆదిత్య, ముత్తాబత్తుల జాన్‌తో పాటు పలువురు వైఎస్సార్‌సీపీలో చేరిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ గుబ్బల తమ్మయ్య, ఎంపీటీసీ చిన్నం ఏడుకొండలు, నడిపూడి సొసైటీ అధ్యక్షుడు కేశవరపు గణపతి, ఉప సర్పంచ్ పూరెళ్ల శ్రీను, పార్టీ ప్రధాన కార్యదర్శి దంపనబోయిన బాబూరావు, పార్టీ అధ్యక్షుడు దామోదర్ తదితరులు ఉన్నారు.

బస్సు యాత్రను విజయవంతం చేయాలి

ఎంపీ మిథున్‌రెడ్డి



మాట్లాడుతున్న పార్టీ రీజనల్ కో–ఆర్డినేటర్ మిథున్‌రెడ్డి, చిత్రంలో నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల గోపి

పాలకొల్లు అర్బన్: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల ప్రయోజనం కోసం నాలుగున్నరేళ్లుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన మేలును తెలియజేసేందుకు వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్రను పార్టీ శ్రేణులంతా విజయవంతం చేయాలని ఎంపీ, వైఎస్సార్ సీపీ ఉభయ గోదావరి జిల్లాల రీజనల్ కో–ఆర్డినేటర్ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక లయన్స్ కమ్యూనిటీ హాలులో సోమవారం పాలకొల్లులో ఈనెల 8న తలపెట్టిన బస్సు యాత్ర జయప్రదం చేయాలని కోరుతూ నియోజకవర్గ స్థాయి నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. కష్టించి పనిచేసిన వారికి పార్టీ తగిన గుర్తింపు ఇస్తుందని, వైఎస్సార్ సీపీకి నియోజకవర్గంలో బలమైన కేడర్ ఉందని, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, జెడ్పీటీసీలతో పార్టీ బలంగా ఉందన్నారు. బస్సు యాత్రను విజయవంతం చేయడంతో పాటు అదే స్ఫూర్తితో 2024లో పాలకొల్లు అసెంబ్లీ సీటును గెలుపు ఖాతాల్లో వేయడానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. బస్సు యాత్ర పూర్తయ్యే వరకు స్థానికంగానే ఉంటానని సూచనలు, సలహాలు ఇవ్వాలని కోరారు. పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) మాట్లాడుతూ బస్సు యాత్రను విజయవంతం చేయడం ద్వారా సీఎం జగన్ రుణం తీర్చుకోవాలన్నారు. యాత్ర విజయవంతానికి కృషిచేస్తున్న వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యుడు చెల్లెం ఆనందప్రకాష్ మాట్లాడుతూ అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషిచేస్తున్న సీఎం జగన్‌ను అందరూ ఆశీర్వదించాలని కోరారు. టీటీడీ బోర్డు మెంబర్ మేకా శేషుబాబు, వైఎస్సార్ సీపీ సేవాదళ్ అధ్యక్షుడు చినిమిల్లి వెంకట్రాయుడు, డీసీఎంఎస్ చైర్మన్ వేండ్ర వెంకటస్వామి మాట్లాడారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిలువూరి కుమారదత్తాత్రేయవర్మ, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు గూడూరి ఉమాబాల, మంతెన యోగేంద్రబాబు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, ఎంపీపీలు చిట్టూరి కనకలక్ష్మి, సబ్బితి సుమంగళి, జడ్పీటీసీ నడపన గోవిందరాజుల నాయుడు, గుంటూరి పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ సంకల్పానికి ఆరేళ్లు

డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ



తాడేపల్లిగూడెంలో వైఎస్సార్ విగ్రహం వద్ద మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ

తాడేపల్లిగూడెం అర్బన్: ప్రజాభీష్టాన్ని తెలుసుకుని వారికి సంక్షేమాన్ని అందించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రజాసంకల్ప పాదయాత్రకు ఆరేళ్లు పూర్తయ్యాయని ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. ప్రజాసంకల్ప యాత్రకు ఆరేళ్లు పూర్తయిన సందర్భంగా సోమవారం స్థానిక పోలీస్ ఐలాండ్ వద్ద వైఎస్సార్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలన చూసిన ప్రజలు మరోమారు ఆయనకు పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. తాడేపల్లిగూడెం నియోజవర్గ అభివృద్ధికి వచ్చే ఎన్నికల్లో తనకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. నాడు వైఎస్సార్ పాలన రామరాజ్యాన్ని తలపిస్తే నేడు సీఎం జగన్ రాజన్న రాజ్యాన్ని తీసుకువచ్చారన్నారు. ప్రజాసంకల్ప యాత్రతో ప్రజల కష్టాలు తెలుసుకొని వారికి కావాల్సిన సంక్షేమ పాలన అందిస్తూ దేశంలోనే ఆదర్శ ముఖ్యమంత్రిగా నిలిచారన్నారు. జగన్ నవరత్నాల పథకాలకు రాష్ట్ర బడ్జెట్ సరిపోదని విమర్శలు చేసిన వారు ఇప్పుడు నోరు మెదపడం లేదని ఎద్దేవా చేశారు. ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి హామీలు నెరవేర్చడంలో సీఎం జగన్ ఆదర్శంగా నిలిచారన్నారు. అన్ని సామాజిక వర్గాలకు సమన్యాయం అందిస్తూ పాలన సాగిస్తున్నారన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీల ప్రభుత్వం ఉన్న రాష్ట్రాల్లో సీఎం జగన్ పథకాలను అమలు చేసేందుకు సిద్ధపడుతున్నారన్నారు. అనంతరం పేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఏఎంసీ చైర్మన్ ముప్పిడి సంపత్‌కుమార్, బొద్దాని శ్రీనివాస్, కొలుకులూరి ధర్మరాజు, కర్రి భాస్కరరావు, మేడపాటి జనార్దనరెడ్డి, ఎంపీపీ దాసరి హైమావతి, కృష్ణారావు, పత్సమట్ల సావిత్రి, నూనె రాధాకృష్ణకుమారి, గొర్రెల రాజా తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలపై ఇంటింటా ప్రచారం

కలెక్టర్ ప్రశాంతి



భీమవరం (ప్రకాశంచౌక్): సంక్షేమ పథకాల లబ్ధిని ఇంటింటా వివరించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ నుంచి వై ఏపీ నీడ్స్ జగన్, ఆరోగ్యశ్రీ యాప్, జగనన్న ఆరోగ్య సురక్ష తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వై ఏపీ నీడ్స్ జగన్ పేరుతో కార్యక్రమాన్ని రూపొందించిందని, జిల్లాలోని ప్రతి సచివాలయంలో ఈ కార్యక్రమం జరిగేలా ఎంపీడీఓలు ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. ఈనెల 9న కార్యక్రమం ప్రారంభిస్తారని, అదేరోజు సాయంత్రం 3 గంటల నుంచి 5 గంటల మధ్యల్లో సచివాలయంలో సమావేశం నిర్వహించి నాలుగున్నరేళ్లలో జరిగిన ప్రగతి, అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించాలని ఆదేశించారు. సమావేశమైన మరుసటి రోజు వలంటీర్లు వెల్ఫేర్ సిబ్బందితో కలిసి సచివాలయ పరిధిలో ఇళ్లకు వెళ్లి కార్యక్రమం ముఖ్య ఉద్దేశం, సంక్షేమ లబ్ధిని ప్రజలకు వివరించి అభిప్రాయాలు తెలుసుకోవాలన్నారు. ప్రజలెవరైనా గ్రీవెన్స్ ఇస్తే వాటిని స్వీకరించి స్పందన పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు.

రిఫరల్ కేసులపై ఆరా : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన క్యాంపుల్లో చేసిన రిఫరల్ కేసులను గురించి కలెక్టర్ ఆరా తీశారు. ఆయా కేసుల్లో చికిత్స పొందుతున్న వారికి ఏడాదిపాటు ఉచితంగా మందులు అందిస్తారన్నారు. సర్జరీకి రిఫర్ చేసిన వారిని వచ్చేనెల 15లోపు వారికి సూచించిన ఆరోగ్యశ్రీ హాస్పిటల్‌లో సర్జరీ చేయించుకునేలా ప్రోత్సహించాలన్నారు. రక్తహీనత బాధితులకు కూడా వైద్య సేవలు అందించాలన్నారు.

ఆదర్శంగా గణపవరం మండలం

ఆరోగ్యశ్రీ యాప్ డౌన్‌లోడ్ చేయించడంలో గణపవరం మండలం మంచి ఫలితాలు కనబర్చిందని అక్కడి ఎంపీడీఓను కలెక్టర్ అభినందించారు. ఆరోగ్యశ్రీ యాప్ ప్రయోజనాలను ప్రజలకు వివరించాలన్నారు. ఈ మేరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలన్నారు. ఎంపీడీఓలను ఎన్నికల రోల్స్‌లో భాగస్వామ్యం చేస్తూ ఏఈఆర్వోలుగా ఆర్డర్లు జారీ చేశామన్నారు. ఇక నుంచి ఎంపీడీఓలు ఎన్నికల రోల్స్‌లో సమర్థవంతంగా పనిచేయాలన్నారు. డీఎల్‌డీఓ కేసీహెచ్ అప్పారావు పాల్గొన్నారు.



నిడమర్రు: బువ్వనపల్లిలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు



కైకలూరు: కైకలూరులో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ

ఆంధ్రా కాల్వ మరమ్మతులకు నిధులు

చింతలపూడి: వర్షాభావంతో వరి పంటలు ఎండిపోయి నష్టపోయిన రైతులను ఆదుకోవడానికి చర్యలు తీసుకోవాలని ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్‌బాబు కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్‌ను కలిసి కోరారు. పంటల బీమాతో పాటు ఆంధ్రా కాల్వ మరమ్మత్తులు, పెద్ద చెరువు ఆక్రమణల తొలగింపుపై చర్చించారు. చింతలపూడి మండలంలో వర్షాభావంతో ఎండిపోయిన వరి పొలాలను ఎంపీ కోటగిరి ఇప్పటికే పరిశీలించారు. దీనిలో భాగంగా సోమవారం ఆయన రైతులు, ఇరిగేషన్ అధికారులతో తన నివాసంలో సమీక్ష నిర్వహించారు. అనంతరం ఏలూరు కలెక్టరేట్‌కు చేరుకుని ఎంపీపీ బి.రాంబాబు నాయక్, రైతులు గిరి భోగారావు, చిట్లూరి అంజిబాబుతో కలెక్టర్‌కు వినతిపత్రం ఇప్పించారు. రైతుల వినతిపై స్పందించిన కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆంధ్రా కాల్వ మరమ్మత్తులకు సుమారు రూ.50 లక్షలు అవసరమవుతాయని, ఈ మేరకు నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే పెద్ద చెరువు ఆక్రమణలు తొలగించమని తహసీల్దార్‌కు ఆదేశాలు జారీ చేశా రు. చెరువు నిర్వహణకు కమిటీని నియమిస్తామని కలెక్టర్ రైతులకు హామీ ఇచ్చినట్లు ఎంపీ చెప్పారు.

క్లుప్తంగా

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



అత్తిలిలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న టైలర్స్

అత్తిలి: జగనన్న తోడు పథకం ద్వారా టైలర్లకు నాలుగో విడత ఆర్థిక సాయం విడుదల చేయడం పట్ల సోమవారం టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. జగనన్న తోడు పథకం ద్వారా టైలర్లకు రూ.10 వేలు బ్యాంకు ఖాతాలో జమయ్యాయని అత్తిలి మండల టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చల్లా శ్రీనివాసరావు తెలిపారు. అత్తిలిలో టైలర్స్ కమ్యూనిటీ భవనం నిమిత్తం స్థల సేకరణకు పంచాయితీలో తీర్మానం చేయడంపై వైఎస్సార్‌సీపీ నాయకులకు అసోసియేషన్ తరపున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టైలర్స్ సంఘ నాయకులు ఆర్.పావన జయకృష్ణ, కసిరెడ్డి వెంకట అప్పారావు, ఈడూరి ప్రసాద్, ఎస్.మురళీకృష్ణ, పీవీ రమణ, ఎస్.బషీర్, చిన్ని, తదితరులు పాల్గొన్నారు.

భర్త మృతిపై ఫిర్యాదు

భీమవరం: తన భర్త మృతిపై అనుమానం ఉందని చినఅమిరానికి చెందిన పి.విజయరాణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని వన్‌టౌన్ సీఐ గుత్తుల శ్రీనివాస్ తెలిపారు. పి.బన్నీ (22) భీమవరం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. కొన్ని రోజుల నుంచి పుట్టింట్లో ఉంటున్న తనకు తన భర్త మృతిపై అనుమానాలు ఉన్నాయని ఆమె ఫిర్యాదులో పేర్కొంది.

బస్సు ప్రమాదంపై 'నారాయణ' నిర్లక్ష్యం

నిమిషాల్లోనే స్పందించిన అధికారులు



ఏలూరు జీజీహెచ్‌లో ప్రమాదానికి గురైన విద్యార్థినిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి

ఏలూరు టౌన్/ ఏలూరు రూరల్: రూరల్ మండలం చొదిమెళ్ళ, దెందులూరు మండలం వేగవరం మధ్యలో నారాయణ విద్యా సంస్థల కళాశాల బస్సు రోడ్డు ప్రమాదానికి గురికావడంతో 17 విద్యార్థులకు తీవ్రగాయాలయ్యాయి. ప్రమాద ఘటన సమాచారం అందుకున్న అధికారులు, దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. క్షతగాత్రులను 108 వాహనంలో ఏలూరు జీజీహెచ్‌కు తరలించారు. జిల్లాలో ఫిట్‌నెస్ లేని ప్రైవేటు, కార్పొరేట్ విద్యా సంస్థల బస్సులపై విచారణ చేపట్టేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి చెప్పారు. నారాయణ కళాశాల బస్సు ప్రమాదంలో గాయపడిన విద్యార్థులకు యుద్ధప్రాతిపదికన వైద్య చికిత్సలు అందించేలా చర్యలు చేపట్టామని చెప్పారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఆ శాఖల అధికారులు చర్యలు తీసుకుంటారని తెలిపారు. తీవ్ర గాయాలైన ప్రశాంతి, కావ్యలను ఏలూరులోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించామన్నారు.

నోరుమెదపని కళాశాల యాజమాన్యం

బస్సు ప్రమాదంపై విద్యా సంస్థల యాజమాన్యం మాత్రం తమకేమి పట్టనట్లు వ్యవహరించింది. కళాశాల బస్సు ఫిట్‌నెస్‌పై పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి. బస్సు స్టీరింగ్ పట్టేయడంతో ప్రమాదం జరిగిందని కొందరు విద్యార్థులు చెబుతున్నారు. మరోవైపు డ్రైవర్ మితిమీరిన వేగంతో బస్సును నడపడం, అదే సమయంలో స్టీరింగ్ పట్టేయడంతో ప్రమాదం చోటు చేసుకుందంటున్నారు. యాజమాన్యం మాత్రం ప్రమాదం జరిగిన రెండు గంటలు తరువాత ఆసుపత్రికి వచ్చి తమకేమీ తెలియదంటూ చెప్పడంపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ప్రమాదానికి గురైన విద్యార్థులు

ప్రశాంతి, కావ్య, పసుపులేటి నివేదిత, కందుకూరి వరలక్ష్మి, జొన్నకూటి అశ్రిత, జొన్నకూటి చందు, పంతగాని నితిన్, వర్షిత, మామిడిపల్లి శృతి, పీ కీర్తన, యడ్ల హర్షకుమార్, సాయి కనకదుర్గ, సీహెచ్ మహాదేవి, వై.గుణశేఖర్, పీ సతీష్, వెంకట సాయి, హర్షకు గాయాలయ్యాయి.

విద్యా సంస్థల యాజమాన్యాల నిర్లక్ష్యం

బస్సులు తరచూ ప్రమాదాలకు గురి కావడానికి ఆయా విద్యా సంస్థల యాజమాన్యాల నిర్లక్ష్యమూ కారణమేనంటూ తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. డ్రైవర్లు మద్యం సేవించి విధులకు హాజరవుతున్నా పట్టించుకోవడం లేదంటున్నారు. జిల్లాలో సుమారు 700 వరకూ విద్యాసంస్థల బస్సులు తిరుగుతున్నాయి. యాజమాన్యాలు డ్రైవర్ల ఆరోగ్య పరిస్థితులను కూడా పరిగణనలోకి తీసుకోకుండా విధుల్లోకి తీసుకుంటున్నారని అంటున్నారు.

విద్యా సంస్థల బస్సులపై ప్రత్యేక పర్యవేక్షణ



విద్యా సంస్థల బస్సులు తరచూ ప్రమాదాలకు గురికావడం దురదృష్టకరం. స్కూల్ బస్సుల ప్రమాదాల నివారణకు ప్రత్యేక పర్యవేక్షణ చేపడతాం. ఇకపై తరచూ ఆయా విద్యా సంస్థల బస్సులపై తనిఖీలు నిర్వహిస్తాం. నిబంధనలకు విరుద్ధంగా తిప్పే బస్సులను రహదారులపైకి రాకుండా నిలువరిస్తాం. విద్యా సంస్థల యాజమాన్యాలకు నోటీసులు జారీ చేసి డ్రైవర్ల నియామకంలోనూ, బస్సుల నిర్వహణలోనూ నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం.

– ఎస్.శాంత కుమారి, ఉప రవాణా కమిషనర్

పిల్లల ప్రాణాలతో యాజమాన్యం ఆటలు



నారాయణ కళాశాల యాజమాన్యం విద్యార్థుల ప్రాణాలతో ఆటలాడుతోంది. ప్రమాదం జరిగినప్పటికీ ఎలాంటి సహాయక చర్యలు తీసుకోకపోవడం అన్యాయం. పెద్ద ఎత్తున ఫీజులు వసూలు చేస్తూ ఫిట్‌నెస్ లేని వాహనాలను నడుపుతూ విద్యార్థుల భవిష్యత్తును యాజమాన్యం ప్రమాదంలోకి నెట్టేస్తుంది. యాజమాన్యంపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని మేం డిమాండ్ చేస్తున్నాం

కాకి నాని, పీడీఎస్‌యూ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు

భార్యపై కత్తితో దాడి



తాడేపల్లిగూడెం ఏరియా ప్రభుత్వాసుపత్రిలో భవానీకి చికిత్స చేస్తున్న దృశ్యం

తాడేపల్లిగూడెం రూరల్: ఇంటికి వచ్చిన భార్యపై భర్త కత్తితో దాడి చేసిన ఘటన సోమవారం సాయంత్రం తాడేపల్లిగూడెం మండలం మాధవరంలో చోటు చేసుకుంది. మాధవరం గ్రామానికి చెందిన శీలబోయిన సింహాద్రి అప్పన్నకు పెంటపాడు మండలం మీనవల్లూరు గ్రామానికి చెందిన భవానీతో 2011లో వివాహం జరిగింది. వివాహ సమయంలో అరెకరం పొలం, రూ.4లక్షలు, పది కాసుల బంగారం ఇచ్చారు. వీరికి ఇద్దరు పిల్లలు. అప్పన్న తన భార్య వేధిస్తుండటంతో తగాదాను పెద్దల సమక్షంలో పెట్టారు. వారి మాటను లెక్కచేయకుండా.. పిల్లల్ని తీసుకుని తాను ఉద్యోగం చేస్తున్న ప్రాంతానికి వెళ్లిపోయాడు. 2021లో భవానికి విడాకులు నోటీసు ఇచ్చాడు. దీంతో భవానీ కుటుంబ సభ్యులు పెంటపాడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. భవానీ కాపురానికి వెళ్తాననడంతో సోమవారం తల్లిదండ్రులు మాధవరంలోని అప్పన్న నివాసానికి తీసుకొచ్చారు. సాయంత్రం 4 గంటల ప్రాంతంలో ఇంటికి వచ్చిన అప్పన్న వారిని నిలదీశాడు. కోపంతో కత్తి తీసుకొచ్చి భవానీపై దాడి చేశాడు. ఆమెకు శరీరంపై పలు చోట్ల గాయాలయ్యాయి. అక్కడే ఉన్న ఆమె తల్లిదండ్రులు తమను కూడా ఏదైనా చేస్తాడనే భయంతో బయటకు వచ్చేశారు. భవానీ కేకలు విన్న స్థానికులు అక్కడకు చేరుకుని ఆమెను ప్రభుత్వాసుపత్రికి తరలించారు. భవానీ తండ్రి ఫిర్యాదు మేరకు రూరల్ ఎస్సై బి.రాజు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

ట్రిపుల్‌ఐటీ విద్యార్థినికి తీవ్ర గాయాలు



తీవ్రంగా గాయపడిన విద్యార్థిని చరిష్మ

నూజివీడు: నూజివీడు ట్రిపుల్‌ఐటీలో ఇంజినీరింగ్ ప్రథమ సంవత్సరం చదువుతున్న పట్టా చరిష్మ(18) రెండో అంతస్తు నుంచి ప్రమాదవశాత్తు జారి పడటంతో తీవ్రంగా గాయపడింది. సోమవారం ఉదయం 10.50 గంటల సమయంలో క్లాసుకు వెళ్లేందుకు కే3 బాలికల హాస్టల్‌లోని రెండో అంతస్తులో ఉన్న తన గది నుంచి బయలుదేరిన చరిష్మ ప్రమాదవశాత్తు రెయిలింగ్స్ నుంచి జారి పడింది. గమనించిన హౌస్ కీపింగ్ సిబ్బంది వెంటనే కేర్ టేకర్‌కు, అధికారులకు తెలియజేశారు. వారు హుటాహుటిన ట్రిపుల్‌ఐటీ క్యాంపస్‌లో ఉన్న ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ ప్రథమ చికిత్స చేసిన అనంతరం ఏరియా ఆసుపత్రికి అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విద్యార్థిని స్వగ్రామం కాకినాడ జిల్లా తాళ్లరేవు. సంఘటన ప్రదేశాన్ని సీఐ ఎంవీవీఎస్ఎన్‌మూర్తి, డీఎస్పీ ఈడే అశోక్‌కుమార్‌గౌడ్‌లు పరిశీలించారు. విద్యార్థిని పరిస్థితి నిలకడగా ఉన్నట్లు ట్రిపుల్‌ఐటీ వర్గాలు తెలిపాయి.

వైఎస్సార్‌సీపీ నేతపై దాడి

ఏలూరు రూరల్: సోమవారం ఏలూరు రూరల్ మండలం గురుకులపేటకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు గుర్రం సుబ్బారావుపై దాడికి పాల్పడ్డారు. తీవ్రంగా గాయపడిన సుబ్బారావును ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి, ఎంపీపీ పెన్మెత్స శ్రీనివాసరాజు ఆయనను పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. తమ్మిలేరు గట్టుపై వెళ్తుండగా అదే ప్రాంతానికి చెందిన ఇద్దరు కర్రలతో దాడి చేశారు.

● గడపగడపకు సంక్షేమం



పెంటపాడు : మండలంలోని ప్రత్తిపాడులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

సీఎం జగన్ చరిత్ర సృష్టిస్తారు



ప్రజాచైతన్య యాత్ర ఏలూరు చేరిన సందర్భంగా జగనన్నకు జేజేలు పలుకుతున్న జయకుమార్

ఏలూరు (ఆర్ఆర్‌పేట) : దేశ రాజకీయ చరిత్రలో ఏ ముఖ్యమంత్రి సాధించలేని చరిత్రను ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సాధించనున్నారని జగనన్న అభిమాన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కావూరి జయకుమార్ తెలిపారు. ప్రకాశం జిల్లా సంతనూతలపాడు నియోజకవర్గం నాగులుప్పలపాడు మండలం ఈదుముడి గ్రామానికి చెందిన జయకుమార్ గత సెప్టెంబర్ 12న ఇడుపులపాయ నుంచి ఆటోలో ప్రారంభించిన ప్రజా చైతన్య యాత్ర 55వ రోజుకు ఏలూరు నగరానికి చేరుకుంది. ఈ సందర్భంగా జయకుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో సామాన్య, మధ్యతరగతి ప్రజల సంక్షేమం కోసం కంకణం కట్టుకుని పని చేస్తున్న ముఖ్యమంత్రి జగన్ అమలు చేస్తున్న పథకాలపై ప్రజల్లో అవగాహన కలిగించడానికే తాను 100 రోజుల ప్రజా చైతన్య యాత్ర ప్రారంభించానని తెలిపారు. రాష్ట్ర ప్రజల్లో ముఖ్యమంత్రిపై అభిమానం చూపుతున్న ప్రజలు యాత్ర పొడవునా తనకు తారసపడుతున్నారని, మరోసారి ముఖ్యమంత్రిగా జగన్‌నే చూడాలని వారు కోరుకుంటున్నారని తెలిపారు. ఈ సారి జరిగే ఎన్నికల్లో 175 సీట్లూ జగన్ సాధించి చరిత్రను తిరగ రాస్తారని తనకు నమ్మకం కలిగిందన్నారు. తన యాత్ర 4,100 కిలోమీటర్లు కొనసాగించి డిసెంబర్ 21న ఇచ్ఛాపురం చేరుకుంటుందన్నారు. జయకుమార్‌ను ఎమ్మెల్యే ఆళ్ల నాని ప్రత్యేకంగా అభినందించారు.

నిధుల దుర్వినియోగంపై అరెస్ట్

టి.నరసాపురం: టి.నరసాపురం సహకార సంఘ సీఈవో తడికలపూడి కిషోర్‌కుమార్‌ను నిధులు దుర్వినియోగం కేసులో సీఐ బి.వెంకటేశ్వరరావు సోమవారం అరెస్టు చేశారు. సహకార సంఘంలో ఇటీవల ఎంక్వైరీ అనంతరం రూ.16.8 కోట్లు నిధులు దుర్వినియోగం అయినట్లు డివిజనల్ కో–ఆపరేటివ్ ఆఫీసర్ ఎం.మోహన్‌బాబు ఇచ్చిన ఫిర్యాదుతో కిషోర్ కుమార్‌పై ఎస్సై బి.సురేంద్రకుమార్ అక్టోబర్ 16న కేసు నమోదు చేశారు. కిషోర్‌కుమార్‌ను సోమవారం అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచగా, ఈ నెల 17 వరకు రిమాండ్ విధించారు.

ప్రకృతిని కాపాడాలని సైకిల్ యాత్ర



సైకిల్ యాత్రలో భాగంగా ఆకివీడు చేరుకున్న చార్లెస్ అంబు

ఆకివీడు: ప్రకృతిని కాపాడుదాం, మనల్ని మనం రక్షించుకుందాం అంటూ తమిళనాడుకు చెందిన చార్లెస్ అంబు ప్రపంచ సైకిల్ యాత్ర చేపట్టాడు. యాత్రలో భాగంగా సోమవారం ఆకివీడు చేరుకున్న ఆయన కొద్దిసేపు విలేకర్లతో మాట్లాడారు. ప్రకృతిని వికృతి చేస్తున్నామని వాపోయారు. పర్యావరణంతోనే మన జీవనం ముడిపడి ఉందని ఎవరూ గుర్తించడంలేదన్నారు. ఇంతవరకూ 20 రాష్ట్రాల్లో 49 వేల కిలోమీటర్లు సైకిల్‌పై ప్రయాణించానని చెప్పారు. ఆయా ప్రాంతాల్లో ప్రజల్ని, విద్యా వంతుల్ని, విద్యార్థుల్ని చైతన్యపరుస్తూ ముందుకు వెళ్లుతున్నాని చెప్పారు. అబ్దుల్ కలాం స్ఫూర్తితో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.

రొయ్యల ధరల తగ్గింపుపై ఆందోళన



రొయ్యల రైతుల సంక్షేమ సంఘం సమావేశంలో మాట్లాడుతున్న గజపతిరాజు

సాక్షి, భీమవరం: రొయ్యల రైతుల కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతున్నా కొనుగోలుదారుల వైఖరిలో మార్పులేకుండా ధరలు తగ్గించి కొనుగోలు చేస్తున్నారని జిల్లా రొయ్యల రైతుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎస్.గజపతిరాజు ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం భీమవరంలో జరిగిన సంఘ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం నిర్ణయం మేరకు రొయ్యల ధరలు 10 రోజుల పాటు నిలకడగా ఉండాలని అయితే వ్యాపారులు గత నాలుగు రోజుల్లో 100 కౌంట్ ధర కిలో రూ. 245 నుంచి రూ. 220 తగ్గించారని ఆందోళన వ్యక్తం చేశారు. పెరుగుతున్న పెట్టుబడులతో రైతులు ఇబ్బందులు పడుతుంటే రొయ్యల ధరలను తగ్గించడంతో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైందన్నారు. సమావేశంలో సంఘం రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మళ్ల తులసీరాం తదితరులు పాల్గొన్నారు.

స్పందన ఫిర్యాదులు తక్షణం పరిష్కరించాలి

సాక్షి, భీమవరం : పోలీసు స్పందనలో వచ్చిన ఫిర్యాదులన్నింటిపై తక్షణం విచారణ చేసి బాధితులకు న్యాయం చేయాలని ఎస్పీ యు.రవిప్రకాష్ అన్నారు. సోమవారం భీమవరం డీఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన స్పందనలో ఎస్పీ రవిప్రకాష్, ఏఎస్పీ ఏవీ సుబ్బరాజు ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లాలో వివిధ ప్రాంతాలకు చెందిన బాధితులు 20 ఫిర్యాదులు అందచేశారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ వరకట్నం వేధింపులు, సరిహద్దుల గొడవలు, సివిల్ వివాదాలకు సంబంధించిన ఫిర్యాదులు ఎక్కువగా ఉన్నాయని, వీటిపై సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి విచారణ చేసి పరిష్కరించాలని ఆదేశించారు.

పీడీఎస్ బియ్యం స్వాధీనం

భీమడోలు : పోలసానిపల్లి ఫ్లైఓవర్ వద్ద వేర్వేరుగా ఘటనల్లో రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న లారీ, వ్యాన్‌ను విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్, సివిల్ సప్లయిస్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. లారీలో తరలిస్తున్న 21 టన్నులు, మరో వ్యాన్‌లో తరలిస్తున్న 1500 కేజీల బియ్యం పట్టుకున్నారు. విజయవాడకు చెందిన బొప్పన సాయి నాగేంద్ర రూ.8.4 లక్షల విలువైన 21 టన్నుల రేషన్ బియ్యాన్ని సేకరించి లారీలో కాకినాడకు తరలించేందుకు లారీ డ్రైవర్ ఈ.వరప్రసాద్‌ను పురమాయించాడు. బియ్యంతో పాటు రూ.10 లక్షల విలువ గల లారీని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వారిపై 6(ఏ), 7(1) కేసులు నమోదు చేశారు. ఫ్లైఓవర్ వంతెన వద్ద మరో వ్యాన్‌లో అక్రమంగా రూ.60వేల విలువ బియ్యాన్ని తరలిస్తుండగా అదుపులోకి తీసుకున్నారు. కామవరపుకోటలోని లాలూ అనే వ్యక్తి రూ.1500 కేజీల పీడీఎస్ రైస్ సేకరించి కైకరానికి చెందిన కామన శ్రీనుకు అమ్మాడు. అతను తణుకు వద్ద గల తేతలికి బియ్యాన్ని తరలించేందుకు వ్యాన్‌ను పురమాయించాడు. ఆ బియ్యంతో పాటు వ్యాన్‌ను స్వాధీనం చేసున్నారు. లాలూ, శ్రీనులపై కేసులు నమోదు చేశారు.

పురందేశ్వరి ఆరోపణలు అర్థరహితం



భీమవరంలో తహసీల్దార్ రవికుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

సాక్షి, భీమవరం : రాష్ట్ర ప్రభుత్వంపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి చేస్తున్న వ్యాఖ్యలు అర్థరహితమని, ఎంపీ విజయసాయిరెడ్డిపై కక్షతోనే ఆరోపణలు చేస్తున్నారని దళిత ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు గంటా సుందరకుమార్ అన్నారు. సోమవారం భీమవరంలో విలేకర్లతో మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నిరంతరం ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తున్నారని అలాంటి వ్యక్తిపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. పురందేశ్వరి టీడీపీ ఏజెంట్‌గా పనిచేస్తున్నారని దుయ్యబట్టారు.

దాడిచేసిన వారిని అరెస్టుచేయాలి

ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల ప్రాంతంలో దళిత యువకుడు కాండ్రు శ్యామ్‌కుమార్‌పై దాడి చేసినవారిని వెంటనే అరెస్టు చేయాలని దళిత ఐక్యవేదిక ఆధ్వర్యంలో భీమవరం తహసీల్దార్ వై.రవికుమార్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా గంటా సుందరకుమార్ మాట్లాడుతూ శ్యామ్‌కుమార్‌ను చిత్రహింసలకు గురి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో గొల్లా రాజ్‌కుమార్, అద్దంకి డేవిడ్, సీహెచ్ చరణ్, బట్టు సతీష్, కె.కల్యాణ్, ఎస్.సిద్ధు, జె.మున్నా తదితరులున్నారు.

సమాజహితం కోసం అన్వేషణ సాగాలి



నిట్‌లో వర్క్‌షాప్‌లో మాట్లాడుతున్న ఎస్ఎన్ బోస్ నేషనల్ సెంటర్ ఫర్ బేసిక్ సైన్సెస్ సైంటిస్టు ఆయాత్తి మల్లికా గుప్తా

తాడేపల్లిగూడెం: విద్యార్థులు నేర్చుకొనే ఆధునిక సాంకేతికత, నైపుణ్యాలను కేవలం తమ సొంతానికి కాకుండా సమాజహితం కోసం అన్వేషణ మార్గాలు వెతికేలా ఉండాలని ఎస్ఎన్ బోస్ నేషనల్ సెంటర్ ఫర్ బేసిక్ సైన్సెస్ (కోల్‌కతా) శాస్త్రవేత్త డాక్టర్ ఆయాత్తి మల్లిక్ గుప్తా అన్నారు. నిట్‌లోని బయోటెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలో ఇన్‌సిలికో మాక్రో మాలిక్యులర్ మోడలింగ్ అండ్ వర్చువల్ స్క్రీనింగ్ అంశంపై రెండు రోజుల పాటు జరుగనున్న వర్క్‌షాప్ సోమవారం ప్రారంభమైంది. మల్లిక్ గుప్తా మాట్లాడుతూ కృత్రిమ మేధస్సు నుంచి బయోటెక్నాలజీ వరకు ప్రతి అంశం ఎంతో విలువైనవన్నారు. మానవాళి ప్రయోజనాలను పరిరక్షించేలా నూతన ఆవిష్కరణల రూపకల్పనకు యువత కృషి చేయాలన్నారు. ప్రోటీన్ల నిర్మాణం, వాటి ఆవశ్యకత, ప్రాధాన్యత, బయోటెక్నాలజీ పరిజ్ఞానంతో ఎలా పరిష్కరించాలనే విషయాలను వివరించారు. కార్యక్రమంలో డాక్టర్ రాజేశ్వర్‌రెడ్డి, ఆచార్యులు డాక్టర్ జగన్‌మోహన్ రావు, శ్రీనివాసన్ తదితరులు పాల్గొన్నారు.

రూ.75 లక్షల నిషేధిత సిగరెట్లు స్వాధీనం

పెదపాడు : రూ.75 లక్షల విలువైన నిషేధిత సిగరెట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పెదపాడు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అక్రమ రవాణా చేస్తున్నట్లు సమాచారం రావడంతో పెదపాడు మండలంలోని కలపర్రు టోల్‌గేట్ వద్ద విజిలెన్స్, పోలీసు, రెవెన్యూ, జీఎస్టీ, లీగల్ మెట్రాలజీ అధికారులు లారీని తనిఖీ చేశారు. బీహార్ నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరుకు వెళ్తుండగా వీటిని స్వాధీనం చేసుకున్నారు. పెదపాడు ఎస్సై చల్లా కృష్ణ కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

క్లుప్తంగా

న్యాయవాదుల సంఘ జిల్లా అధ్యక్షుడిగా కామేష్


కామేష్‌ను సత్కరిస్తున్న న్యాయవాదులు

తణుకు అర్బన్: న్యాయవాదుల సంఘ అభివృద్ధికి అండగా ఉంటానని పశ్చిమ గోదావరి జిల్లా న్యాయవాదుల సంఘ అధ్యక్షుడు సూరంపూడి కామేష్ అన్నారు. తణుకులో పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన సందర్భంగా సూరంపూడి కామేష్‌ను తణుకు బార్ అసోసియేషన్ న్యాయవాదులు సోమవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ న్యాయవాద వృత్తికున్న గౌరవాన్ని కాపాడుతూ జూనియర్ న్యాయవాదులకు తమ వృత్తిలో అభివృద్ధి చెందే విధంగా తోడ్పడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు వి.గోవిందరావు, జి.అంబేత్, కేవీవీఎస్ మూర్తి, కామన మునిస్వామి, పొట్ల సురేష్, సీహెచ్ నాగేశ్వరరావు, యాకోబు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అన్నసమారాధన


దళితవాడ రామాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేస్తున్న కమిటీ సభ్యులు

అత్తిలి: మండలంలోని బల్లిపాడు గ్రామంలో గొంతమ్మ, నందమ్మ పండుగను పురస్కరించుకుని సోమవారం అఖండ అన్నసమారాధన నిర్వహించారు. దళితవాడ రామాలయం వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. గొంతమ్మ, నందమ్మ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గ్రామస్తుల సహకారంతో అన్నదానం జరిపారు. ఈసందర్భంగా రామాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.

చలో హైదరాబాద్ మహాసభను జయప్రదం చేయండి


పట్టణంలో ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

తాడేపల్లిగూడెం (టీఓసీ): ఈనెల 11వ తేదీన చలో హైదరాబాద్ మాదిగల విశ్వరూప మహాసభ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వక్తలు తెలిపారు. సోమవారం మహాజన్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి, తాడేపల్లిగూడెం, తణుకు ఎమ్మార్పీస్ ఎంస్పీ ఇంచార్జి విసంపల్లి సిద్దులు ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి చలో హైదరాబాద్ వివరాలతో కూడిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ రాబోయే శీతాకాలంలో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్దత కల్పించాలని కోరారు. ఎంఆర్‌పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

దాళ్వాలో పీఆర్ -126 రకం సాగు చేపట్టవద్దు

అత్తిలి: దాళ్వాసీజన్‌లో పీఆర్-126 రకం వరి వంగడం సాగును చేపట్టవద్దని జిల్లా వ్యవసాయశాఖ అధికారి జడ్ వెంకటేశ్వరరావు రైతులకు విజ్ఞప్తి చేశారు. దాళ్వాసాగుకు అధికమంది రైతులు పీఆర్-126 రకం సాగు చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారని, ఎవరైనా రైతులు ఈరకం సాగుచేసిన వారు ధాన్యాన్ని ప్రైవేటుగా మాత్రమే అమ్ముకోవాలని చెప్పారు. ప్రభుత్వం పీఆర్ 126 రకం ధాన్యాన్ని కొనుగోలు చేయదని తెలిపారు. రైతులు వరినాట్లు వేసే పద్ధతి కాకుండా నేరుగా విత్తనాలు వెదజల్లే పద్ధతిని అలవాటు చేసుకోవాలని సూచించారు. దీనిద్వారా నీటివినియోగం, కూలి ఖర్చులు, 7 రోజులు పంటకాలం తగ్గించుకోవచ్చన్నారు. రైతులు దాళ్వాసాగులో వ్యవసాయశాఖ తెలిపే సూచనలు పాటిస్తూ, మంచి దిగుబడులు సాధించుకోవాలని వెంకటేశ్వరరావు కోరారు.

‘సంకల్పం’తోనే సంక్షేమ పథకాల అమలు

- పథకాలతో పేదల అభివృద్ధి
- నాలుగున్నరేళ్ల సీఎం జగన్ పాలన దేశానికి స్ఫూర్తి
- ఎమ్మెల్సీ వంకా రవీంద్రనాథ్

తణుకు అర్బన్: ప్రజా సంకల్పయాత్రలో జగనన్న అడుగులే నేటి సంక్షేమ పథకాల ఫలాలని ఎమ్మెల్సీ వంకా రవీంద్రనాథ్ అన్నారు. ప్రజా సంకల్పయాత్రకు ఆరేళ్లు పూర్తి అయిన సందర్భంగా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు ఆదేశాల మేరకు తణుకులో వైఎస్సార్‌సీపీ శ్రేణులు రాష్ట్రపతి రోడ్డులోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా రవీంద్రనాథ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అప్పటి ప్రజాసంకల్పయాత్ర చరిత్రలో సువర్ణాక్షలతో లిఖించబడిందని అన్నారు. పాదయాత్రలో ప్రజల కష్టాలు నేరుగా చూసి ఆ కష్టాలను తీర్చే క్రమంలోనే సంక్షేమ పథకాలను రూపొందించారని స్పష్టం చేశారు. రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ గుబ్బల తమ్మయ్య మాట్లాడుతూ ప్రజాసంకల్పయాత్రలో జగన్‌మోహన్‌రెడ్డి 3,648 కిలోమీటర్ల పాదయాత్ర చారిత్రాత్మకమని అన్నారు. ప్రజల కష్టాలను నేరుగా చూసి నవరత్నాల్లో భాగంగా సంక్షేమ పథకాలను ప్రజలకు అందచేయడం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే దక్కుతుందని అన్నారు. విద్యా, వైద్యానికి అత్యధిక ప్రాధాన్యతనివ్వడమే కాకుండా వలంటీరు వ్యవస్థ ద్వారా ప్రజలందరికీ సంక్షేమాన్ని చేరువ చేసిన యువ ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి పేరొందారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు మంగెన సూర్య, వైఎస్సార్‌సీపీ వైద్య విభాగం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ దాట్ల సుందరరామరాజు, రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మెహర్ అన్సారీ, ఏఎంసీ చైర్మన్ నత్తా కృష్ణవేణి, వైస్ చైర్మన్ మారిశెట్టి శివశంకర్, జేసీఎస్ పట్టణ కన్వీనర్ యిండుగపల్లి బలరామకృష్ణ, నియోజకవర్గ ఎస్సీసెల్ అధ్యక్షుడు పొట్ల సురేష్, నత్తా భాను, పెన్మెత్స రామరాజు, పైబోయిన ఏసుబాబు, తాటిపర్తి వాసు, రేలంగి రాంబాబు, సామంతుల అప్పారావు, గెద్దాడ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.


తాడేపల్లిగూడెం అర్బన్: పేదలకు పండ్లు పంపిణీ చేస్తున్న ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ


తణుకు అర్బన్: వైఎస్సార్ విగ్రహం వద్ద కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్సీ రవీంద్రనాథ్ తదితరులు

పేదలకు పండ్లు పంపిణీ

తాడేపల్లిగూడెం అర్బన్: ప్రజాసంకల్ప పాదయాత్రకు ఆరేళ్లు పూర్తి అయిన సందర్భంగా ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ అధ్వర్యంలో వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక పోలీస్‌ఐలాండ్ వద్ద వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం పేదలకు పండ్లు పంపిణీ చేశారు.


ఇరగవరం: వైఎస్సార్ విగ్రహం వద్ద కేక్ కట్ చేస్తున్న నాయకులు

నవరత్నాలకు నాంది

తణుకు టౌన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేపట్టిన ప్రజా సంకల్ప యాత్ర ఆరేళ్లు పూర్తి అయిన సందర్భంగా మండలంలోని వైఎస్సార్ సీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు వేడుకలు ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బోడపాటి వీర్రాజు సొసైటీ అధ్యక్షురాలు వై విజయమూర్తి, ఎంపీటీసీ సభ్యుడు కాళ్ల సన్యాసిరావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు పెండ్యాల మణికంఠ, తదితరులు పాల్గొన్నారు. వేల్పూరు గ్రామంలో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రజుమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు నున్న దుర్గాప్రసాద్, సొసైటీ అధ్యక్షుడు పెనుమర్తి వెంకట్రామన్న, వైస్ ఎంపీపీ ఐ శెట్టి శేషుకుమారి, ఎంపీటీసీ చంద్రు శ్యామల, ఇతర పార్టీనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. తేతలి గ్రామంలో గ్రామ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు కోట నాగేశ్వరరావు, నాయకులు, సరెళ్ల వీరతాత, శ్రీను, కోట స్వామీజీ, దారం శ్రీను పాల్గొన్నారు. దువ్వ గ్రామంలో ఎంపీపీ రుద్ర ధనరాజు, సర్పంచ్ అద్దా బాబు, గ్రామ కమిటీ అధ్యక్షుడు గోపాల కృష్ణ, ముద్దాపురం గ్రామంలో జెడ్పీటీసీ సభ్యురాలు ముళ్లపూడి అన్నపూర్ణదేవి, సర్పంచ్ మజ్జి పద్మ, ఎంపీటీసీ కామన కృష్ణవేణి, గ్రామ కమిటీ అధ్యక్షుడు తుమ్మగంటి నాగ సత్యనారాయణ తదితరులు ఆయా గ్రామాల్లోని వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ప్రజా సంకల్ప యాత్రకు ఆరేళ్లు

ఇరగవరం: సంక్షేమ పరిపాలన సీఎం జగన్‌మోహన్‌రెడ్డితో సాధ్యపడుతుందని డీసీఎంఎస్ డైరెక్టర్ పెన్మెత్స సుబ్బరాజు, మండల పార్టీ అధ్యక్షుడు కొప్పిశెట్టి దుర్గా ప్రసాద్‌లు తెలిపారు. సోమవారం ఇరగవరం వైఎస్సార్ విగ్రహం వద్ద సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాదయాత్ర చేసి ఆరు ఏళ్లు పూర్తి అయిన సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల గుండెల్లో సీఎం జగన్ చేసిన పాదయాత్ర చిరస్థాయిగా మిగిలిపోతుందన్నారు. జిల్లా పార్టీ కార్యదర్శి చోడే జోషి, గ్రామ సర్పంచ్ కంకిపాటి శ్రీనివాస్, కె ఇల్లిందల పర్రు , మల్లి రెడ్డి నాగార్జున, చవ్వాకుల శ్రీనివాస్, అత్తిలి ఏఎంసీ వైస్ చైర్మెన్ మామిడిశెట్టి శ్రీనివాస్, ఎంపీటీసీ పాల పాలేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ
- ప్రత్తిపాడులో గడపగడపకు మన ప్రభుత్వం


ప్రత్తిపాడులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ముగింపు సందర్భంగా కేక్ కట్ చేస్తున్న ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

పెంటపాడు: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ తెలిపారు. ప్రతిపాడు గ్రామంలో సోమవారం మూడో రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన పలు ప్రాంతాల్లో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ద్వారా అందుతున్న పథకాల లబ్ధిని వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జగనన్నతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. అధికారదాహం కోసం విలువలులేని పార్టీల నాయకులను ప్రజలు తిరస్కరించడం ఖాయమన్నారు. కాపు జాతిని యావత్తూ పవన్ కల్యాణ్ చంద్రబాబు పాదాల ముందు పెడతామనుకొంటే కాపులు సహించరన్నారు. జగనన్న ప్రభుత్వంలో రైతులకు ఎంతో లబ్ధి చేకూరిందన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో రైతులు ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పేదల పక్షపాతిగా అనేక పథకాలు ప్రవేశపెట్టారన్నారు. గత ప్రభుత్వంలో చంద్రబాబు దోపిడీకి పాల్పడితే నేడు జగనన్న కొన్ని లక్షల కోట్ల రూపాయలు ప్రజలందరికీ పథకాల పేరిట పంచుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దాసరి హైమావతి, మండల పార్టీ అధ్యక్షుడు కైగాల శ్రీనివాస్, వీర్ల గోవింద్, వీర్ల వెంకటేష్, వీర్ల రామచంద్రరావు, సత్యనారాయణ, తాడిపర్తి మురళి, ఆకుల శేఖర్, దుర్గారావు, నారాయణ రావు, సొసైటీ అధ్యక్షుడు గుండుమోగుల సాంబయ్య, వై.జంక్షన్ దుర్గమ్మ అమ్మవారి ఆలయ చైర్మన్ సైపురెడ్డి రాంబాబు, తూము చిన్న, దాసరి ప్రవీణ, జవ్వాది శేషగిరి, కాసాని శ్రీను, చల్లాకుమారస్వామి, లింగమూర్తి, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ సంపదరావు కృష్ణారావు, తహసిల్దార్ జీవీ శేషగిరి రావు, ఎంపీడీవో బాలాజీ, ఎంఈవో టీవీ రామకృష్ణ, ఏవో పార్ధసారధి, పంచాయతీ రాజ్ డీఈ, ఏఈ వేణుగోపాల్, నవీన్, దేవ వెంకటరమణ, దేవరశెట్టి రాంబాబు, మద్రే కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

కార్పెంటర్ అసోసియేషన్ క్రమశిక్షణ కమిటీ సభ్యునిగా వల్లూరి

తణుకు అర్బన్:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్పెంటర్ (వడ్రంగి) అసోసియేషన్ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యుడిగా తణుకుకు చెందిన వల్లూరి రామకృష్ణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా మోగంటి అచ్యుతం ఎన్నికయ్యారు.





పేదల వైద్యానికే జగనన్న ఆరోగ్య సురక్ష


తణుకులో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రవీంద్రనాథ్

తణుకు అర్బన్: పేదల అనారోగ్య సమస్యలకు ఖరీదైన వైద్యాన్ని ఉచితంగా అందించాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని ఎమ్మెల్సీ వంకా రవీంద్రనాథ్ అన్నారు. తణుకు నంబరు 1 మున్సిపల్ పాఠశాలలో సోమవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వలంటీరు పరిధిలోని 50 ఇళ్లకు ఇంటింటికీ వెళ్లి ఏఎన్ఎంల ద్వారా సుగర్, బీపీ పరీక్షలు నిర్వహించి వైద్యసేవలు అవసరమైన వారిని వైద్య శిబిరాలకు రప్పించి ఉచితంగా వైద్యం అందిస్తున్నట్లు చెప్పారు. ఈ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకుని ఉచిత వైద్యసేవలు పొందుతున్నారని అన్నారు. ఈ వైద్య శిబిరంలో 1,250 మంది ప్రజానీకం హాజరై వైద్యసేవలు పొందినట్లు జగనన్న ఆరోగ్య సురక్ష నోడల్ ఆఫీసర్ డాక్టర్ బి.దుర్గామహేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ గుబ్బల తమ్మయ్య, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు మంగెన సూర్య, ఏఎంసీ చైర్మన్ నత్తా కృష్ణవేణి, ఏఎంసీ మాజీ చైర్మన్ ఉండవల్లి జానకి, ఫహీమా, కుడుపూడి చంద్రరావు, జల్లూరి జగదీష్, పుల్లెపు సూర్యచంద్రరావు, సచివాలయ సెక్రటరీలు, మునిసిపల్ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

తణుకు టౌన్: పేదల ఆరోగ్యం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ వంకా రవీంద్రనాథ్ చెప్పారు. సోమవారం తణుకు పైడిపర్రులో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ వంకా రవీంద్రనాథ్ మాట్లాడుతూ రాష్ట్రంలో పేదలందరి ఆరోగ్యం కోసం వారి వద్దకే కార్పొరేట్ వైద్యులను పంపించి వైద్య పరీక్షలు చేస్తున్నారని చెప్పారు. ప్రభుత్వ ఎంతో వ్యయంతో చేపట్టిన ఈకార్యక్రమాన్ని వైద్యం అవసరం ఉన్న ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈశిబిరంలో రాష్ట్ర శెట్టి బలిజ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ గుబ్బల తమ్మయ్య, ఏఎంసీ వైస్ చైర్మన్ మారిశెట్టి శివశంకర్, పట్టణ సచివాలయాల కన్వీనర్ ఇండుగపల్లి బలరామకృష్ణ, పట్టణ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు మంగెన సూర్య, నాయకులు ములగాల శ్రీనివాసు, రాంబాబు, డాక్టర్ బీ దుర్గామహేశ్వరరావు, సచివాలయ సిబ్బంది, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. ఈశిబిరంలో 740 మందికి వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యాధికారి బీ దుర్గామహేశ్వరరావు చెప్పారు.



బ్రహ్మారావు సేవలు మరువలేనివి


సభలో మాట్లాడుతున్న ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

పెంటపాడు: సర్పంచ్‌గా, ఉన్నత విలువలు కలిగిన రాజకీయ నేతగా చీర్ల బ్రహ్మారావు సేవలు మరువలేనివని, ఆయన మృతి తనకు వ్యక్తిగతంగా తీరని లోటని ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ పేర్కొన్నారు. వైఎస్సార్ సీపీ నాయకులు, ప్రత్తిపాడు గ్రామ సర్పంచ్‌గా పనిచేసిన చీర్లబ్రహ్మారావు విగ్రహావిష్కరణ సోమవారం సాయంత్రం గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పాల్గొన్న కొట్టు సత్యనారాయణ విగ్రహాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. ప్రత్తిపాడు గ్రామ సర్పంచ్‌గా బ్రహ్మారావు ఎంతో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో తణుకుకు చెందిన వైఎస్సార్ సీపీ నాయకులు చీర్ల రాధయ్య, గూడెంకు చెందిన ప్రముఖులు యోగ్గిన నాగబాబు, పసల అచ్యుతం, పసల కొండ, భీమడోలు ఏవో చీర్ల రావికుమార్, బ్రహ్మారావు కుటుంబసభ్యులతో పాటు, పార్టీ నాయకులు వీర్ల గోవింద్, వీర్ల వెంకటేష్, వీర్ల సత్యనారాయణ, తూము చిన్న, ఆకుల రామచంద్రరావు, సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు పెన్నాడ సూరిబాబు, పార్టీ అధ్యక్షుడు కైగాల శ్రీనివాస్, ఎంపీపీ దాసరి హైమావతి, మండల సమాఖ్య అధ్యక్షురాలు ప్రవీణ పాల్గొన్నారు.







పారిస్ ఒలింపిక్స్ హాకీ క్వాలిఫయింగ్ టోర్నీ: భారత్‌కు కఠిన సవాలు

వచ్చే ఏడాది జరిగే పారిస్ ఒలింపిక్స్ క్రీడలకు అర్హత సాధించేందుకు భారత మహిళల హాకీ జట్టు శ్రమించాల్సి ఉంటుంది. జనవరి 13 నుంచి 19 వరకు రాంచీలో జరిగే ఒలింపిక్స్ క్వాలిఫయింగ్ టోర్నీ-1కు సంబంధించిన వివరాలను అంతర్జాతీయ హాకీ సమాఖ్య (ఎఫ్ఐహెచ్) సోమవారం విడుదల చేసింది. ప్రపంచ ఆరో ర్యాంకర్ భారత్‌తోపాటు ఈ టోర్నీలో ప్రపంచ ఐదో ర్యాంకర్ జర్మనీ, న్యూజిలాండ్ (9), జపాన్ (11), చిలీ (14), అమెరికా (15), ఇటలీ (19), చెక్ రిపబ్లిక్ (25) జట్లు బరిలో ఉన్నాయి. ఈ టోర్నీలో స్వర్ణ, రజత, కాంస్య పతకాలు నెగ్గిన మూడు జట్లు పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధిస్తాయి. జనవరి 13 నుంచి 20 వరకు స్పెయిన్‌లోని వాలెన్సియాలో ఎనిమిది జట్ల (బెల్జియం, కెనడా, బ్రిటన్, ఐర్లాండ్, మలేసియా, దక్షిణ కొరియా, స్పెయిన్, ఉక్రెయిన్) మధ్య క్వాలిఫయింగ్-2 టోర్నీ జరుగుతుంది. ఈ టోర్నీ ద్వారా మరో మూడు జట్లు పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత పొందుతాయి.

డబుల్ ధమాకా...





- స్విస్ గ్రాండ్ చెస్ టోర్నీలో విజేతలుగా నిలిచిన వైశాలి, విదిత్
- ఇద్దరూ క్యాండిడేట్స్ టోర్నీకి అర్హత

ఐల్ ఆఫ్ మ్యాన్ (యూకే): అంతర్జాతీయ వేదికపై భారత చెస్ క్రీడాకారులు ఆర్. వైశాలి, విదిత్ సంతోష్ గుజరాతి సత్తా చాటుకున్నారు. అంతర్జాతీయ చెస్ సమాఖ్య (ఫిడే) ఆధ్వర్యంలో ఐల్ ఆఫ్ మ్యాన్ దీవిలో జరిగిన స్విస్ గ్రాండ్ టోర్నీలో ఓపెన్ విభాగంలో విదిత్ (మహారాష్ట్ర), మహిళల విభాగంలో వైశాలి (తమిళనాడు) చాంపియన్స్‌గా అవతరించారు. ఈ టోర్నీలో టైటిల్ సాధించిన తొలి భారతీయ క్రీడాకారులుగా వీరిద్దరు గుర్తింపు పొందారు. నిర్ణీత 11 రౌండ్ల తర్వాత విదిత్ 8.5 పాయింట్లతో... వైశాలి కూడా 8.5 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచారు. విదిత్ ఏడు గేముల్లో గెలిచి, మూడు గేమ్‌లను 'డ్రా' చేసుకొని, మరో గేమ్‌లో ఓడిపోయాడు. వైశాలి ఆరు గేముల్లో నెగ్గి, ఐదు గేమ్‌లను 'డ్రా' చేసుకొని అజేయంగా నిలిచింది. చాంపియన్స్‌గా నిలిచిన విదిత్‌కు ట్రోఫీలతో పాటు 80 వేల డాలర్లు (రూ. 66 లక్షల 57 వేలు), వైశాలికి ట్రోఫీలతో పాటు 25 వేల డాలర్లు (రూ. 20 లక్షల 80 వేలు) ప్రైజ్‌మనీగా లభించాయి. ఈ టైటిల్స్‌తో ఓపెన్ విభాగంలో విదిత్... మహిళల విభాగంలో వైశాలి క్యాండిడేట్స్ టోర్నీకి అర్హత సాధించారు. ఓపెన్, మహిళల విభాగాల్లో వేర్వేరుగా ఎనిమిది మంది ప్లేయర్ల మధ్య క్యాండిడేట్స్ టోర్నీ వచ్చే ఏడాది ఏప్రిల్‌లో 2 నుంచి 25 వరకు కెనడాలోని టొరంటోలో జరుగుతుంది. క్యాండిడేట్స్ టోర్నీలో విజేతగా నిలిచిన వారు ఓపెన్ విభాగంలో ప్రస్తుత ప్రపంచ చాంపియన్ డింగ్ లిరెన్ (చైనా)తో... మహిళల విభాగంలో ప్రస్తుత వరల్డ్ చాంపియన్ జు వెన్‌జున్ (చైనా)తో ప్రపంచ చాంపియన్‌షిప్ టైటిల్ కోసం తలపడతారు.

వెర్‌స్టాపెన్‌కు 17వ విజయం

బ్రెజిల్ గ్రాండ్‌ప్రి టైటిల్ సొంతం



సావ్‌పాలో (బ్రెజిల్): మరోసారి తన ఆధిపత్యాన్ని చాటుకున్న రెడ్‌బుల్ జట్టు డ్రైవర్ మాక్స్ వెర్‌స్టాపెన్ ఈ ఏడాది ఫార్ములావన్ సీజన్‌లో 17వ విజయాన్ని నమోదు చేశాడు. సీజన్‌లోని 20వ రేసు బ్రెజిల్ గ్రాండ్ ప్రిలో వెర్‌స్టాపెన్ అగ్రస్థానాన్ని దక్కించుకున్నాడు. 71 ల్యాప్‌ల ప్రధాన రేసును 'పోల్ పొజిషన్'తో ప్రారంభించిన అతను చివరిదాకా తన ఆధిక్యాన్ని కాపాడుకొని విజేతగా నిలిచాడు. వెర్‌స్టాపెన్ అందరికంటే వేగంగా ఒక గంట 56 నిమిషాల 48.894 సెకన్లలో రేసును ముగించి టైటిల్ దక్కించుకున్నాడు. మొత్తం 20 మంది డ్రైవర్లలో 14 మంది మాత్రమే రేసును పూర్తి చేశారు. ఈ ఏడాది మొత్తం 22 రేసులు ఉండగా.. ఇప్పటికి 20 రేసులు ముగిశాయి. 17 రేసుల్లో వెర్‌స్టాపెన్ నెగ్గగా... రెండు రేసుల్లో సెర్జియో పెరెజ్ (రెడ్‌బుల్), ఒక రేసులో కార్లోస్ సెయింజ్ (ఫెరారీ) గెలిచారు. ఈ సీజన్‌లోని తదుపరి రేసు లాస్‌వేగస్ గ్రాండ్‌ప్రి ఈనెల 19న జరుగుతుంది.

ఫైనల్లో స్వియాటెక్



కాన్‌కున్ (మెక్సికో): మహిళల టెన్నిస్ సీజన్ ముగింపు టోర్నీ డబ్ల్యూటీఏ ఫైనల్స్‌లో ప్రపంచ రెండో ర్యాంకర్ ఇగా స్వియాటెక్ (పోలాండ్) ఫైనల్లోకి దూసుకెళ్లింది. సోమవారం జరిగిన రెండో సెమీఫైనల్లో స్వియాటెక్ 6-3, 6-2తో ప్రపంచ నంబర్ వన్, గత ఏడాది రన్నరప్ సబలెంకా (బెలారస్)పై గెలిచింది. ఐదో ర్యాంకర్ జెస్సికా పెగూలా (అమెరికా)తో జరిగే ఫైనల్లో స్వియాటెక్ గెలిచి విజేతగా నిలిస్తే మళ్లీ నంబర్‌వన్ ర్యాంక్‌ను సొంతం చేసుకుంటుంది.

గట్టెక్కిన బంగ్లాదేశ్

- వరుస ఆరు పరాజయాల తర్వాత మరో విజయం
- ప్రపంచకప్‌లో తొలిసారి శ్రీలంకపై గెలుపు
- కెప్టెన్ షకీబ్ ఆల్‌రౌండ్ ప్రదర్శన
- అసలంక సెంచరీ వృథా



నజ్ముల్ షకీబ్



అసలంక

న్యూఢిల్లీ: ప్రపంచకప్‌లో అద్భుతం సాధిద్దామనే లక్ష్యంతో భారత గడ్డపై అడుగుపెట్టిన బంగ్లాదేశ్ తొలి మ్యాచ్‌లో గెలిచి శుభారంభం చేసింది. ఆ తర్వాత ఒకటి కాదు.. రెండు కాదు.. మూడు కాదు.. వరుసగా ఆరు పరాజయాలను చవిచూసి సెమీఫైనల్ రేసు నుంచి నిష్క్రమించింది. ఈ ప్రపంచకప్‌లో టాప్-7లో నిలిస్తేనే 2025 చాంపియన్స్ ట్రోఫీకి అర్హత సాధించే అవకాశం ఉండటంతో బంగ్లాదేశ్‌కు ఎనిమిదో మ్యాచ్ కీలకంగా మారింది. మాజీ విశ్వవిజేత శ్రీలంకతో జరిగిన ఈ పోరులో బంగ్లాదేశ్ మూడు వికెట్ల తేడాతో నెగ్గి మళ్లీ గెలుపు బాట పట్టింది. గెలుపుదారిలో వికెట్లను చేజార్చుకోవడం కలవరపెట్టినా... చివరకు బంగ్లాదేశ్ నుంచి విజయం మాత్రం చేజారలేదు. ప్రపంచకప్ చరిత్రలో శ్రీలంకపై బంగ్లాదేశ్‌కిదే తొలి విజయం కావడం విశేషం. 280 పరుగుల లక్ష్య ఛేదనలో నజ్ముల్ హొస్సేన్ షాంతో (101 బంతుల్లో 90; 12 ఫోర్లు), 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' షకీబుల్ హసన్ (65 బంతుల్లో 82; 12 ఫోర్లు, 2 సిక్సర్లు) కీలకపాత్ర పోషించారు. చివర్లో తౌహిద్ హ్రిదయ్ (7 బంతుల్లో 15 నాటౌట్; 2 సిక్సర్లు) నిలబడి బంగ్లాదేశ్ విజయాన్ని ఖాయం చేశారు. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు దిగిన శ్రీలంక 49.3 ఓవర్లలో 279 పరుగుల వద్ద ఆలౌటైంది. చరిత్ అసలంక (105 బంతుల్లో 108; 6 ఫోర్లు, 5 సిక్సర్లు) సెంచరీ సాధించాడు. ప్రత్యర్థి బౌలర్లు తంజిమ్ హసన్ (3/80), షోరిఫుల్ (2/51), షకీబుల్ హసన్ (2/57) సమష్టిగా వికెట్లు పడగొట్టారు. అనంతరం బంగ్లాదేశ్ 41 పరుగులకే ఓపెనర్లు తంజిద్ హసన్ (9), లిటన్ దాస్ (23) వికెట్లను కోల్పోయింది. ఈ దశలో నజ్ముల్, షకీబ్ అర్ధసెంచరీలతో ఆదుకున్నారు. మూడో వికెట్‌కు 169 పరుగులు జోడించారు. 210 వద్ద షకీబ్, మరో పరుగు తర్వాత నజ్ముల్ నిష్క్రమించారు. మహ్మదుల్లా (22), ముష్ఫికర్ (10), మిరాజ్ (3) స్వల్ప వ్యవధిలో అవుటవ్వడంతో బంగ్లాదేశ్‌కు ఇబ్బంది ఎదురైంది. అయితే తౌహిద్, తంజిమ్ జట్టును విజయతీరానికి చేర్చారు.

స్కోరు వివరాలు

శ్రీలంక ఇన్నింగ్స్: నిసాంక (బి) తంజిమ్ 41; పెరీరా (సి) ముష్ఫికర్ (బి) షోరిఫుల్ 4; మెండిస్ (సి) షోరిఫుల్ (బి) షకీబ్ 19; సమరవిక్రమ (సి) మహ్మదుల్లా (బి) షకీబ్ 41; అసలంక (సి) లిటన్ (బి) తంజిమ్ 108; మాథ్యూస్ (టైమ్డ్ అవుట్) 0; ధనంజయ (స్టంప్డ్) ముష్ఫికర్ (బి) మిరాజ్ 34; తీక్షణ (సి) సబ్-అహ్మద్ (బి) షోరిఫుల్ 21; చమీర (రనౌట్) 4; రజిత (సి) లిటన్ (బి) తంజిమ్ 0; మదుషంక (నాటౌట్) 0; ఎక్స్‌ట్రాలు 7; **మొత్తం (49.3 ఓవర్లలో ఆలౌట్) 279. వికెట్ల పతనం:** 1-5, 2-66, 3-72, 4-135, 5-135, 6-213, 7-258, 8-278, 9-278, 10-279. **బౌలింగ్:** షోరిఫుల్ 9.3-0-51-2, టస్కిన్ 10-1-39-0, తంజిమ్ హసన్ 10-0-80-3, షకీబ్ 10-0-57-2, మిరాజ్ 10-0-49-1. **బంగ్లాదేశ్ ఇన్నింగ్స్:** తంజిద్ (సి) నిసాంక (బి) మదుషంక 9; లిటన్ దాస్ (ఎల్బీడబ్ల్యూ) (బి) మదుషంక 23; నజ్ముల్ (బి) మాథ్యూస్ 90; షకీబ్ (సి) అసలంక (బి) మాథ్యూస్ 82; మహ్మదుల్లా (బి) తీక్షణ 22; ముష్ఫికర్ (బి) మదుషంక 10; తౌహిద్ (నాటౌట్) 15; మిరాజ్ (సి) అసలంక (బి) తీక్షణ 3; తంజిమ్ (నాటౌట్) 5; ఎక్స్‌ట్రాలు 23; **మొత్తం (41.1 ఓవర్లలో 7 వికెట్లకు) 282. వికెట్ల పతనం:** 1-17, 2-41, 3-210, 4-211, 5-249, 6-255, 7-269. **బౌలింగ్:** మదుషంక 10-1-69-3, తీక్షణ 9-0-44-2, కసున్ రజిత 4-0-47-0, చమీర 8-0-54-0, మాథ్యూస్ 7.1-1-35-2, ధనంజయ డిసిల్వా 3-0-20-0.

ప్రపంచకప్ పాయింట్ల పట్టిక

జట్టు	ఆ	గె	ఓ	పా	నె.ర.రే.
భారత్	8	8	0	16	2.456
దక్షిణాఫ్రికా	8	6	2	12	1.376
ఆస్ట్రేలియా	7	5	2	10	0.924
న్యూజిలాండ్	8	4	4	8	0.398
పాకిస్తాన్	8	4	4	8	0.036
అఫ్గానిస్తాన్	7	4	3	8	-0.330
బంగ్లాదేశ్	8	2	6	4	-1.142
శ్రీలంక	8	2	6	4	-1.160
నెదర్లాండ్స్	7	2	5	4	-1.398
ఇంగ్లండ్	7	1	6	2	-1.504

నోట్: ఆ-ఆడినవి, గె-గెలిచినవి, ఓ-ఓడినవి, పా-పాయింట్లు, నె.ర.రే.-నెట్ రన్‌రేట్

ప్రపంచకప్‌లో నేడు

ఆస్ట్రేలియా X అఫ్గానిస్తాన్
వేదిక: ముంబై
మధ్యాహ్నం 2 గంటల నుంచి స్టార్ స్పోర్ట్స్, హాట్‌స్టార్ యాప్‌లో ప్రత్యక్ష ప్రసారం

మాథ్యూస్ 'టైమ్డ్ అవుట్'

తొలి క్రికెటర్‌గా గుర్తింపు



శ్రీలంక క్రికెటర్ ఏంజెలో మాథ్యూస్ అనూహ్య, అరుదైన రీతిలో అవుటై క్రికెట్ చరిత్రలో తన పేరును లిఖించుకున్నాడు. 146 ఏళ్ల అంతర్జాతీయ క్రికెట్‌లో 'టైమ్డ్ అవుట్' ద్వారా అవుట్ అయిన తొలి క్రికెటర్‌గా అతను నిలిచాడు. సోమవారం బంగ్లాదేశ్‌తో న్యూఢిల్లీలో జరిగిన మ్యాచ్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. లంక ఇన్నింగ్స్ 25వ ఓవర్ రెండో బంతికి సమరవిక్రమ అవుటయ్యాడు. నిబంధనల ప్రకారం తర్వాతి బ్యాటర్ 2 నిమిషాల్లోగా బంతిని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి. క్రీజ్‌లోకి మాథ్యూస్ సరైన సమయానికే వచ్చినా బంతిని ఎదుర్కోవడంలో ఆలస్యం చేశాడు. తన హెల్మెట్‌ను సరి చేసుకుంటుండగా దాని స్ట్రాప్ తెగింది. దాంతో మరో హెల్మెట్ కోసం సైగ చేయగా, చమిక మైదానంలోకి పరుగెత్తుకుంటూ వచ్చాడు. అప్పటికే సమయం మించిపోవడంతో బౌలర్, బంగ్లాదేశ్ కెప్టెన్ షకీబ్ 'టైమ్డ్ అవుట్' కోసం అప్పీల్ చేశాడు. దాంతో అప్పీల్‌ను పరిగణనలోకి తీసుకున్న అంపైర్లు చర్చించి నిబంధనల ప్రకారం మాథ్యూస్‌ను 'అవుట్'గా ప్రకటించారు. తన హెల్మెట్ సమస్యను బ్యాటర్ అంపైర్లకు వివరించినా వారు స్పందించలేదు. ఆ తర్వాత అప్పీల్ వెనక్కి తీసుకోమని షకీబ్‌ను కూడా కోరినా అతను ససేమిరా అనడంతో మాథ్యూస్ వెనుదిరగక తప్పలేదు. అనంతరం ఫోర్త్ అంపైర్ ఏడ్రియన్ హోల్డ్‌స్టాక్ దీనిపై మరింత స్పష్టతనిచ్చారు. 'మాథ్యూస్‌కు హెల్మెట్ సమస్య కూడా రెండు నిమిషాల తర్వాత వచ్చింది. అప్పటికీ అతను బంతిని ఎదుర్కోకుండా ఆలస్యం చేశాడు. క్రీజ్‌లోకి వచ్చే ముందు ఎక్విప్‌మెంట్‌లో అన్నింటినీ సరిగ్గా చూసుకోవడం కూడా బ్యాటర్‌దే బాధ్యత' అని ఆయన చెప్పారు. దాంతో షకీబ్ క్రీడా స్ఫూర్తి అంశాన్ని పక్కన పెడితే నిబంధనల ప్రకారం మాథ్యూస్‌ను అవుట్‌గా ప్రకటించడం సరైందే.

పంజాబ్ ఎట్టకేలకు...

మొహాలి: దేశవాళీ టి20 క్రికెట్ టోర్నమెంట్ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో పంజాబ్ జట్టు తొలిసారి చాంపియన్‌గా అవతరించింది. బరోడా జట్టుతో జరిగిన ఫైనల్లో పంజాబ్ 20 పరుగుల తేడాతో గెలిచింది. గతంలో పంజాబ్ నాలుగుసార్లు (2007, 2012, 2013, 2015) పంజాబ్ జట్టు రన్నరప్‌తో సరిపెట్టుకుంది. మొదట బ్యాటింగ్‌కు దిగిన పంజాబ్ 20 ఓవర్లలో 4 వికెట్లకు 223 పరుగులు సాధించింది. అన్‌మోల్‌ప్రీత్ సింగ్ (61 బంతుల్లో 113; 10 ఫోర్లు, 6 సిక్స్‌లు) మెరుపు సెంచరీ చేశాడు. అనంతరం బరోడా 20 ఓవర్లలో 7 వికెట్లకు 203 పరుగులు చేసి ఓడిపోయింది. బౌలర్ అర్ష్‌దీప్ సింగ్ (4/23) పంజాబ్ విజయంలో కీలక పాత్ర పోషించాడు.

సినిమా



రవితేజ

కనిపించడు.. వ్యాపించి ఉంటాడు!

''కొండలో లావాని కిందకి పిలవకు... ఊరు ఉండదు.. నీ ఉనికి ఉండదు'' అంటూ రవితేజ వాయిస్ ఓవర్‌తో మొదలవుతుంది 'ఈగల్' సినిమా టీజర్. రవితేజ హీరోగా కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ థ్రిల్లర్ చిత్రం ఇది. కావ్యా థాపర్, అనుపమా పరమేశ్వరన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ చిత్రం టీజర్‌ను సోమవారం విడుదల చేశారు మేకర్స్. ''ఎక్కడుంటాడు?(అనుపమా పరమేశ్వరన్).. అడవిలో ఉంటాడు.. నీడై తిరుగుతుంటాడు.. కనిపించడు. కానీ వ్యాపించి ఉంటాడు ('అవసరాల' శ్రీనివాస్) వంటి డైలాగ్స్ టీజర్‌లో ఉన్నాయి. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఈ చిత్రం సంక్రాంతి సందర్భంగా జనవరి 13న విడుదల కానుంది. ఈ చిత్రానికి సంగీతం: దావ్ జాంద్, సహ-నిర్మాత: వివేక్ కూచిభొట్ల.



అనుష్క

అనుష్క @ 50

'మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి' వంటి హిట్ మూవీ తర్వాత అనుష్క నటించనున్న తెలుగు చిత్రం ఏంటి? అనే ప్రశ్నకు సోమవారం సమాధానం దొరికింది. నేడు (నవంబర్ 7) అనుష్క పుట్టినరోజు. ఈ సందర్భంగా ఆమె నటించనున్న తాజా సినిమా ప్రకటన వచ్చింది. అనుష్క లీడ్ రోల్‌లో జి.అశోక్ దర్శకత్వంలో 'భాగమతి'ని నిర్మించిన యూవీ క్రియేషన్స్ అధినేతలు వంశీ, ప్రమోద్ తాజాగా 'భాగమతి 2'ని ప్రకటించారు. అనుష్క నటించనున్న 50వ చిత్రం ఇది. ఇక 'భాగమతి' చిత్రం 2018 జనవరి 26న విడుదలై, మంచి విజయం సాధించిన విషయం తెలిసిందే. దాదాపు ఆరేళ్లకి 'భాగమతి 2' సినిమా ప్రకటించారు వంశీ, ప్రమోద్. ఈ సినిమాని భారీ స్థాయిలో నిర్మించేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు. ఈ చిత్ర దర్శకుడు, నటీనటులు, ఇతర సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలోనే ప్రకటించనున్నారు. కాగా అనుష్క నటించిన తాజా మలయాళ చిత్రం 'కథనార్' విడుదలకు సిద్ధమవుతోంది.



కమల్ హాసన్

రంగరాయ శక్తివేల్ నాయకర్.. థగ్‌లైఫ్

'నాయగన్'(1987) చిత్రం తర్వాత హీరో కమల్‌హాసన్, దర్శకుడు మణిరత్నం కాంబినేషన్‌లో రూపొందుతున్న తాజా చిత్రానికి 'థగ్ లైఫ్' టైటిల్‌ని ఖరారు చేసి, టైటిల్ అనౌన్స్‌మెంట్ వీడియోను సోమవారం రిలీజ్ చేశారు మేకర్స్. అలాగే ఈ చిత్రంలో త్రిష, దుల్కర్ సల్మాన్, 'జయం' రవి కీలక పాత్రలు పోషించనున్నట్లు కూడా వెల్లడించారు. 'రంగరాయ శక్తివేల్ నాయకర్.. నాది కాయల్ పట్టినమ్', 'రంగరాయ శక్తివేల్ నాయకర్ అంటే క్రిమినల్, గూండా, యాకుజా. యాకుజా అంటే జపనీస్‌లో గ్యాంగ్‌స్టర్ అని అర్థం', 'చావు నా కోసం ఎదురుచూడటం ఇదేం తొలిసారి కాదు. చివరిసారి కూడా కాదు', 'నా పేరు రంగరాయ శక్తివేల్ నాయకర్.. మర్చిపోవద్దు' అని కమల్‌హాసన్ చెప్పే డైలాగ్స్ 'థగ్స్ లైఫ్' టైటిల్ అనౌన్స్‌మెంట్ వీడియోలో ఉన్నాయి. కమల్‌హాసన్, మణిరత్నం, ఆర్ మహేంద్రన్, శివ అనంత్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. నేడు కమల్ బర్త్ డే సందర్భంగా 'థగ్ లైఫ్'కి సంబంధించిన విశేషాలను సోమవారం వెల్లడించారు మేకర్స్. ఈ చిత్రానికి సంగీతం: ఏఆర్ రెహమాన్, కెమెరా: రవి కె.చంద్రన్.

నన్ను కొత్తగా చూస్తారు

- రాఘవా లారెన్స్

రాఘవా లారెన్స్, ఎస్‌జే సూర్య ప్రధాన పాత్రల్లో నటించిన పీరియాడికల్ యాక్షన్ డ్రామా 'జిగర్ తండ డబుల్ ఎక్స్'. కార్తీక్ సుబ్బరాజు దర్శకత్వంలో కార్తికేయన్ నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 10న తెలుగు, తమిళం, హిందీ భాషల్లో విడుదల కానుంది. ఈ సందర్భంగా రాఘవా లారెన్స్, ఎస్‌జే సూర్య హైదరాబాద్‌లో జరిగిన విలేకర్ల సమావేశంలో చెప్పిన విశేషాలు.



ఎస్‌జే సూర్య, రాఘవా లారెన్స్

లారెన్స్ మాట్లాడుతూ – ''జిగర్ తండ' సినిమాలోని గ్యాంగ్‌స్టర్ పాత్రలో నటించే తొలి అవకాశం నాకే వచ్చింది. కానీ అప్పుడు ఇతర ప్రాజెక్ట్స్‌తో బిజీగా ఉండటం వల్ల చేయడం కుదర్లేదు. ఆ తర్వాత 'జిగర్ తండ'కు రెండు జాతీయ అవార్డులు వచ్చాయి. దీంతో 'జిగర్ తండ' కు సీక్వెల్ ఉన్నట్లయితే అందులో నేను నటిస్తానని కార్తీక్ సుబ్బరాజుకి చెప్పాను. ఈ సీక్వెల్ 'జిగర్ తండ: డబుల్ ఎక్స్' కథ సిద్ధమైన ఏడాది తర్వాత కార్తీక్ సుబ్బరాజు ఫోన్ చేసి చెప్పారు. కథ నచ్చడంతో ఈ సినిమాలో నటించాను. ● ఈ సినిమా విషయంలో దర్శకుడు కార్తీక్ చెప్పినట్లు చేశాను. ప్రేక్షకులు కొత్త రాఘవా లారెన్స్‌ని చూస్తారు. సినిమా ఫస్టాఫ్‌లో యాక్షన్, సెకండాఫ్‌లో భావోద్వేగాల సన్నివేశాలు ఉంటాయి. ముఖ్యంగా చివరి 20 నిమిషాలు ప్రేక్షకుల హృదయాలను హత్తుకునేలా ఉంటుంది. సినిమా చూసిన తర్వాత ప్రేక్షకుల హృదయం కూడా బరువెక్కుతుంది. ● త్వరలో 'కాంచన 4' స్టార్ట్ చేస్తాను. ఇక సూపర్ స్టార్ రజనీకాంత్‌గారి కోసమే కాదు.. సూపర్ స్టార్, మెగాస్టార్ (చిరంజీవిని ఉద్దేశిస్తూ..) కలిసి యాక్ట్ చేసే ఓ మల్టీస్టారర్ స్క్రిప్ట్ నా దగ్గర ఉంది. కానీ వారు యాక్ట్ చేయాలి కదా'' అన్నారు.

నటుడు- దర్శకుడు ఎస్‌జే సూర్య మాట్లాడుతూ- ''దర్శకత్వం-నటన..ఈ రెండింటిలో నాకు నటన అంటేనే ఇష్టం. అయితే నా కెరీర్ ప్రారంభంలో యాక్టింగ్ అవకాశాల కోసం డైరెక్షన్‌ని వారధిగా వినియోగించుకున్నాను. ఇక 'జిగర్ తండ: డబుల్‌ఎక్స్'లో లారెన్స్‌గారిది గ్యాంగ్‌స్టర్ రోల్. నాదేమో దర్శకుడు కావాలనుకునే పాత్ర. నా పాత్రలో సత్యజిత్ రేగారి సినిమాల రిఫరెన్స్ ఉండటంతో ఇదొక బహుమతిగా భావించి ఈ మూవీ చేశాను. మంచి మాస్ కమర్షియల్ అంశాలు ఉన్న సందేశాత్మక చిత్రం ఇది. ఈ సినిమా షూటింగ్ కోసం ఓ విలేజ్ సెట్ వేయాల్సి వచ్చింది. ఇందులో భాగంగా ఓ రోడ్, బ్రిడ్జ్ వేశాం. అప్పటికే రోడ్, బ్రిడ్జ్ సౌకర్యాలు లేక ఇబ్బందిపడుతున్న ఆ గ్రామస్తులకు ఇవి ఇప్పుడు ఉపయోగపడుతున్నాయి. నేను నటిస్తూ, నా దర్శకత్వంలో ఓ సినిమా రానుంది'' అని చెప్పుకొచ్చారు.



బన్నీ వాసు, తేజా మార్ని, అల్లు అరవింద్, అనిల్ రావిపూడి, శివానీ, రాహుల్ విజయ్, విద్య

ఈ కథ చాలా సంతృప్తినిచ్చింది

- నిర్మాత అల్లు అరవింద్

రాహుల్ విజయ్, శివానీ రాజశేఖర్ లీడ్ రోల్స్‌లో శ్రీకాంత్, వరలక్ష్మీ శరత్‌కుమార్ కీలక పాత్రల్లో నటించిన చిత్రం 'కోట బొమ్మాళి పీఎస్'. తేజా మార్ని దర్శకత్వంలో 'బన్నీ' వాసు, విద్యా కొప్పినీడి నిర్మించిన ఈ సినిమా ఈ నెల 24న విడుదల కానుంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో జరిగిన ఈ సినిమా టీజర్ లాంచ్ ఈవెంట్‌కి దర్శకుడు అనిల్ రావిపూడి, నిర్మాత అల్లు అరవింద్ అతిథులుగా హాజరయ్యారు. అల్లు అరవింద్ మాట్లాడుతూ– ''పోలీసులను రాజకీయ నాయకులు ఏ విధంగా వాడుకున్నారనే అంశంపై ఈ సినిమా ఉంటుంది. చాలా సంతృప్తినిచ్చిన కథ ఇది. పోలీసులు పడే బాధలు, ఇబ్బందులు ఈ సినిమాలో ఉంటాయి'' అన్నారు. ''ఈ సినిమా ఒరిజినల్ (మలయాళ చిత్రం 'నాయట్టు') చూశాను. 'కోట బొమ్మాళి'లో చాలా మార్పులు చేశారు. టీజర్ చాలా ఆసక్తిగా ఉంది. ఇప్పుడు నిర్మాతగా వస్తున్న విద్యాగారు సక్సెస్ కావాలని కోరుకుంటున్నాను'' అన్నారు అనిల్ రావిపూడి. ''తేజా మార్ని డైరెక్షన్, కాశీ నాగేంద్ర డైలాగ్స్ ప్రేక్షకులను ఆలోచింపజేస్తాయి. సిటీల్లో జరిగే ఎన్నికల గురించి నాకు పెద్దగా తెలియదు. ఊర్లలో ఉన్న, అక్కడి ఎలక్షన్స్‌లో పాల్గొంటున్న వారికి ఈ సినిమాలోని కొన్ని సన్నివేశాలు గట్టిగా తగుల్తాయి. కొంతమంది రాజకీయ నాయకులకు కూడా తగలొచ్చు. ఏ పార్టీకీ కొమ్ము కాసేలా ఈ సినిమా ఉండదు'' అన్నారు 'బన్నీ' వాసు. ''నేరస్తులను పట్టుకోవాల్సిన పోలీసులే ఓ కేసులో ఇరుక్కుని ఎలా అవస్థలు పడ్డారనేది ఈ సినిమా కాన్సెప్ట్'' అన్నారు తేజా మార్ని. ''ఈ సినిమా కోసం అందరూ చాలా కష్టపడ్డారు'' అన్నారు విద్యా. ఈ కార్యక్రమంలో చిత్ర కో ప్రొడ్యూసర్స్ భాను-రియాజ్, రైటర్ కాశీ నాగేంద్ర, ఆర్ట్ డైరెక్టర్ గాంధీ, నిర్మాతలు ధీరజ్, వంశీ నందిపాటి, ఎస్‌కేఎన్ పాల్గొన్నారు.



గౌరీకృష్ణ

ఈ విజయం కొత్తగా ఉంది

- నిర్మాత గౌరీకృష్ణ

''నేను గతంలో పలు సినిమాలు నిర్మించినా అనుకున్నంత విజయం సాధించలేదు. 'మా ఊరి పొలిమేర 2' చిత్రంతో తొలి హిట్ అందుకున్నా.. ఈ విజయం చాలా కొత్తగా ఉంది. మా సినిమాని ఆదరిస్తున్న ప్రేక్షకులకు కృతజ్ఞతలు'' అని నిర్మాత గౌరీకృష్ణ అన్నారు. 'సత్యం' రాజేశ్, కామాక్షీ భాస్కర్ల జంటగా డా. అనిల్ విశ్వనాథ్ దర్శకత్వం వహించిన చిత్రం 'మా ఊరి పొలిమేర 2'. గౌరీకృష్ణ నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 3న విడుదలైంది. ఈ సందర్భంగా గౌరీకృష్ణ మాట్లాడుతూ– ''మా ఊరి పొలిమేర' తొలి భాగం విజయం సాధించిందని సీక్వెల్ తీయలేదు. అనిల్ విశ్వనాథ్‌పై నమ్మకంతోనే 'మా ఊరి పొలిమేర 2' తీశాం. గీతా ఆర్ట్స్ సంస్థకు చెందిన వంశీ నందిపాటిగారు విడుదల చేయడం వల్ల సినిమాకు ప్లస్ అయ్యింది. నిర్మాతగా నా తర్వాతి చిత్రానికి కథా చర్చలు జరుగుతున్నాయి'' అన్నారు.

అన్నదమ్ముల అనుబంధం



సంపూర్ణేష్ బాబు, సంజోష్

సంపూర్ణేష్ బాబు, సంజోష్, ప్రాచీ బన్సాల్, ఆర్తీ గుప్తా కీలక పాత్రల్లో నటించిన చిత్రం 'సోదరా'. మన్‌మోహన్ మేనంపల్లి దర్శకత్వం వహించారు. చంద్ర చంగల్ల నిర్మించిన ఈ సినిమా ఫస్ట్ లుక్‌ని నిర్మాత వివేక్ కూచిభొట్ల రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా దర్శక-నిర్మాతలు మాట్లాడుతూ– ''అన్నదమ్ముల అనుబంధం నేపథ్యంలో వినోదాత్మకంగా 'సోదరా'ను రూపొందించాం. ఇటీవలే విడుదలైన మోషన్ పోస్టర్‌కి మంచి స్పందన వచ్చింది. ఈ సినిమాని త్వరలోనే విడుదల చేయనున్నాం'' అన్నారు. ఈ చిత్రానికి సంగీతం: సునీల్ కశ్యప్, కెమెరా: జాన్.

ఇది మనందరి కథ

- దర్శకుడు మారేష్ శివన్



''ప్రేమ, లక్ష్యం.. ఈ రెండింటినీ ఒకేసారి ఎంచుకోవాల్సి వస్తే ఏం చేస్తారు? ఏం చేయాలి? అనే సందేశంతో 'అలా నిన్ను చేరి' సినిమా తీశా. ప్రతి మనిషిలో జరిగే కథ ఇది. యువతరంతో పాటు కుటుంబ సమేతంగా చూడదగ్గ చిత్రం ఇది. మా చిత్రాన్ని చూసిన తర్వాత కొంత మందైనా మారతారనే నమ్మకం ఉంది'' అని దర్శకుడు మారేష్ శివన్ అన్నారు. దినేష్ తేజ్, హెబ్బా పటేల్, పాయల్ రాధాకృష్ణ ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన చిత్రం 'అలా నిన్ను చేరి'. కొమ్మాలపాటి శ్రీధర్ సమర్పణలో కొమ్మాలపాటి సాయి సుధాకర్ నిర్మించిన ఈ సినిమా ఈ నెల 10న విడుదలవుతోంది. మారేష్ శివన్ విలేకరులతో మాట్లాడుతూ–''ఈ చిత్ర కథ 2012 నేపథ్యంలో జరుగుతుంది. 2012లో రాసుకున్న కథే అయినా ఇందులోని ప్రేమ, భావోద్వేగాలు ఇప్పటి వారికి కూడా నచ్చుతాయి. సుభాష్ ఆనంద్ సంగీతం ఓ ప్లస్. ఈ సినిమా ప్రీమియర్ చూసిన డైరెక్టర్ త్రినాథరావు, నిర్మాతలు బెక్కం వేణుగోపాల్, బెల్లంకొండ సురేష్‌వంటి వారు మంచి సినిమా తీశానని అభినందించారు. ప్రేక్షకులు థియేటర్స్ నుంచి అదే భావోద్వేగంతో బయటికొస్తారు'' అన్నారు.